

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 418 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 11 మే 2025 | వెల : 4/-

## ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పారు

- భారత సైనికులకు మద్దతుగా కిషన్‌రెడ్డి కీలక పిలుపు
- భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టుబెట్టారు



హైదరాబాద్

పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పారని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టుబెట్టారని- మిగతా3లో



# యుద్ధానికి బ్రేక్

## కాల్పుల విరమణకు భారత్, పాక్ అంగీకారం

- శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి
- భారత్– పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయి
- ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించింది
- వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు
- ఉగ్రవాదంపై రాజీపడేది లేదు: జైశంకర్
- ఇరు దేశాలు సంయమనం పాటించాలి : డొనాల్డ్ ట్రంప్

2

*అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్దన్న పాత్రలో ఇరు దేశాల మధ్య రాజీ కోసం ప్రయత్నించారు. కాల్పుల విరమణకు అమెరికాను పాకిస్తాన్ ఆశ్రయించడంతో ట్రంప్ మధ్యవర్తిత్వం వహించి భారత్‌తో చర్చించారు. దీనికి భారత్ కూడా అంగీకరించి మే 12వ తేదీన పాక్‌తో చర్చలకు సిద్ధమైంది.*



## మే 27నే కేరళకు నైరుతి రుతుపవనాలు

- నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందే ప్రవేశించనున్నాయి.
- జులై 8 నాటికి ఇవి దేశమంతా విస్తరిస్తాయి
- ఈ సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం

## దేశ రక్షణ కోసం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాం

## ఇండియన్ ఆర్మీ

వివరాలు 2లో..



- ఇరు దేశాల యుద్ధంలో పాక్ ఆర్మీకి భారీ నష్టం వాటిల్లింది
- పాక్ తప్పుడు కథనాలు ప్రచారం చేసింది
- భారత్ ఎయిర్ బేస్ పై దాడి చేసినట్లు అసత్య ప్రచారం చేశారు
- పాక్ చెప్పినట్లు.. భారత్ ఆర్మీకి ఏమీ నష్టం జరగలేదు
- ఎల్ఓసీ దగ్గర పాక్ తీవ్రంగా నష్టపోయింది.




## రూ.300 కోట్లతో లక్నోలో బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్..

- మే 11న ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్
- స్ట్రాటజిక్ మెటీరియల్స్ టెక్నాలజీ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాన
- తమిళనాడు తర్వాత దేశంలో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేసిన రెండవ రాష్ట్రం ఉత్తరప్రదేశ్.

## పట్నంలో పుట్టగొడుగుల్లా

# ప్రైవేటు ఆస్పత్రులు

- ఆర్ఎంపీ డాక్టర్లు, నర్సులతో చికిత్సలు
- ప్రముఖ వైద్యులపేరిట ఆస్పత్రులకు అనుమతులు
- స్టాఫ్ నర్సులు, ఆర్ఎంపీలతో వైద్యశాలలు



హైదరాబాద్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రం ప్రైవేటు దవాఖానాలకు కేరాఫ్‌గా మారింది. గల్లీకో దవాఖానాను ఏర్పాటుచేసి అర్హతలేని వైద్యులు, వైద్య చికిత్సలపై ఏమాత్రం అనుభవంలేని నర్సులను నియమించి పేద ప్రజల దగ్గర దవాఖానాల పేరిట పెద్ద ఎత్తున అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం లోని ప్రైవేటు ఆస్పత్రులు వివాదాలకు కేరాఫ్‌గా మారుతున్నాయి. ప్రముఖ వైద్యులపేరిట ఆస్పత్రులకు అనుమతులు తీసుకుని స్టాఫ్ నర్సులు, ఆర్ఎంపీలతో వైద్యశాలలు కొనసాగిస్తున్నారు. అనుభవం, అర్హత ఉన్న డాక్టర్ల పేరుతో ఆస్పత్రులను నెలకొల్పి.. వైద్యులు నగరంలో ఎక్కడో ఉంటూ, స్థానికంగా ఉన్న నర్సులతో వాట్సప్ కాల్స్ ద్వారా వైద్య చికిత్సలు కొనసాగిస్తున్నారు. డబ్బుల సంపాదనే పరమావధిగా రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతూ.. లక్షల్లో ఫీజులు - మిగతా3లో



## సరిహద్దుల్లో ఉద్రిక్తత


కేంద్రమంత్రి బండి సంజయ్‌కు తెలుగు విద్యార్థుల లేఖ

- శ్రీనగర్ నుంచి స్వస్థలాలకు తెలుగు విద్యార్థులు
- సరిహద్దుల్లో బాంబుల మోతతో విద్యార్థుల ఆందోళన
- తమను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- వెంటనే స్పందించిన మంత్రి బండి

## యుద్ధప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- సమస్యలుంటే పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని ఇంజినీర్లను ఆదేశం
- ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపాదించిన తరహాలో ఇల్లందు మీదుగా నీరు ఇస్తే జిల్లా మొత్తానికి ప్రయోజనకరంగా ఉంటుంది
- అవసరమైన చోట లింక్ కెనాల్ ద్వారా పనులు చేపట్టవచ్చు





## 'ఇకపై ఉగ్ర చర్యలను యుద్ధంగానే పరిగణిస్తాం

- భారత్ హెచ్చరిక
- చర్యకు, ప్రతిచర్య గట్టిగానే ఉంటుంది.
- భవిష్యత్తులో ఉగ్రదాడులు జరిగినా.. వారికి మద్దతుగా నిలిచినా, దాన్ని యుద్ధ చర్యగానే పరిగణిస్తాం

## భారత సైన్యం పోరాటం అద్భుతం



- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
- 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం కలిచివేసిందన్నారు.
- తెలంగాణ రాష్ట్రం సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నా
- మన సైనికులకు బలాన్ని అందించి, ఉగ్రవాదులపై విజయం సాధించాలని మనసారా ఆకాంక్షిస్తున్నా

# యుద్ధానికి బ్రేక్

**ఇంటర్నెట్ డెస్క్:** గత కొన్ని రోజులుగా భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్- పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు.

శనివారం సాయంత్రం భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. "మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ,



గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారు" అని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.

### ఉగ్రవాదంపై రాజీపడేది లేదు: జైశంకర్

ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణపై విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాల్పుల విరమణ, సైనిక చర్యలను నిలిపివేయడంపై భారత్, పాక్ ఈ రోజు ఓ అవగాహనకు వచ్చాయన్నారు. ఉగ్రవాదం విషయంలో మాత్రం భారత్ తన రాజీలేని వైఖరిని కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన

భారత్-పాకిస్తాన్ మధ్య ఘర్షణలు పూర్తిగా ఆగిపోవాలని కోరుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే వెల్లడించారు. ఇరు దేశాలు సంయమనం పాటించాలని కోరారు. ఇప్పటిదాకా జరిగింది చాలు, ఇకనైనా ఘర్షణలకు తెరదించాలని భారత్, పాక్‌లకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో తన వంతు సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నానని సూచించారు. భారత్, పాక్ మధ్య శాంతి కోసం తాను చేయగలిగినదంతా చేస్తానని ప్రకటించారు.

## పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించండి.. సీజ్‌ఫైర్‌పై కాంగ్రెస్

**ఢిల్లీ:** భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణకు అంగీకారంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ప్రధాని మోదీ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాజకీయ పార్టీలన్నింటికి జరిగిన పరిణామాలను వివరించాలని కోరింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసింది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం గడిచిన 18 రోజులుగా జరిగిన పరిణామాలు, కలికట్టుగా తీసుకున్న నిర్ణయాలను చర్చించేందుకు సమావేశం నిర్వహించాలని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

### స్వాగతిస్తున్నా: ఒమర్ అబ్దుల్లా

భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణను స్వాగతిస్తున్నట్లు జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. ఇదే ఒప్పందం రెండ్రోజుల ముందు జరిగి ఉంటే కొంత రక్తపాతాన్ని, కొన్ని జీవితాలను కాపాడిటనట్లయ్యేదని పేర్కొన్నారు. ఎట్టకేలకు ఇరు దేశాల మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ జనరల్స్ (%ణ+మీ%) సరిహద్దుల్లో కాల్పుల విరమణకు అంగీకరించడం స్వాగతించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. దాడుల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఉపశమనం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం ఉందని ఒమర్ అబ్దుల్లా అన్నారు.



# పాపం పాకిస్తాన్ భుకంపాలు, దాడులు, బాంబులు

**ఇస్లామాబాద్ :** ఓ వైపు సరిహద్దుల్లో భారత్‌తో ఘర్షణ పెట్టుకుని ఆ మంట ఆర్పుకోవడానికి కిందా మీదా పడుతున్న పాకిస్తాన్ కు వరుస భూకంపాలు సమస్యగా మారాయి. ఇటీవలి కాలంలో నాలుగు భూకంపాలు వచ్చాయి.శనివారం తెల్లవారుజామున కూడా భూకంపం వచ్చిటన్లుగా తెలుస్తోంది. బలూచిస్తాన్, ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, గిల్గిట్-బాల్టిస్తాన్, పంజాబ్, సింధ్, పాక్ ఆక్రమిత కశ్మీర్ వంటి ప్రాంతాల్లో భూకంపాల వచ్చాయి. గత 30 రోజులలో, పాకిస్తాన్‌లో 2.0 మాగ్నిట్యూడ్‌కు పైగా 25 భూకంపాలు నమోదయ్యాయి. వీటిలో అత్యధిక తీవ్రత 5.7 మాగ్నిట్యూడ్‌తో ఏప్రిల్ 19, 2025న ఆఫ్ఘనిస్తాన్‌లోని అష్కాషమ్ సమీపంలో సంభవించింది.తాజాగా శనివారం తెల్లవారుజాము 1:44 గంటలకు పాకిస్తాన్‌లో 4.0 మాగ్నిట్యూడ్ తీవ్రతతో భూకంపం సంభవించింది. నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ (ఔఆూ) ప్రకారం ఈ భూ కంపం వల్ల ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం నమోదు కాలేదు ఈ భూకంపం ఎక్కువ లోతు లేనిది కావడంతో ఉపరితలంపై ఎక్కువ ప్రభావం చూపుతాయి, కానీ ఈ భూకంపం తీవ్రత సాపేక్షంగా తక్కువగా ఉండటం పెద్ద నష్టం జరగలేదని భావిస్తున్నారు. మే 5,2024.2 మాగ్నిట్యూడ్ భూకంపం, ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలోని చిత్రాల్ జిల్లా సమీపంలో, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు వద్ద సంభవించింది. ఈ భూకంపం వల్ల కూడా నష్టం నమోదు కాలేదు, కానీ స్థానికులు భయాందోళనకు గురయ్యారు. గత 25 సంవత్సరాలలో, పాకిస్తాన్‌లో సగటున సంవత్సరానికి 314 భూకంపాలు నమోదవుతున్నాయి, వీటిలో 4.0 మాగ్నిట్యూడ్‌కు పైగా 172,5.0మాగ్నిట్యూడ్‌కు పైగా 11.8 భూకంపాలు ఉన్నాయి. 7.0 మాగ్నిట్యూడ్‌కు పైగా భూకంపాలు సగటున ప్రతి 7.8 సంవత్సరాలకు ఒకసారి సంభవిస్తాయి.2005లో సంభవించిన 7.6 మాగ్నిట్యూడ్ భూకంపం 74,000 మంది మరణాలకు కారణమైంది, ఇది అత్యంత వినాశకరమైన భూకంపాలలో ఒకటి. 1945లో 8.1 మాగ్నిట్యూడ్ భూకంపం తుర్బత్ సమీపంలో సంభవించింది, ఇది 1900 నుండి అత్యంత తీవ్రమైనది. తాజా భూకంపం తీవ్రత తక్కువగా ఉన్నప్పటికీ, పాకిస్తాన్‌లోని భూకంప ప్రమాదం ఎప్పటికీ ఉంటుంది.



లోతులేని భూకంపాలు తరచూ ఆఫ్టర్‌షాక్‌లకు దారితీస్తాయి.అయితే ఈ భూప్రకంపనలను కొంత మంది భారత్ చేసిన దాడులే కారణం అని చెబుతున్నారు కానీ ఎలాంటి ఆధారాలు లేవు.

### పాకిస్తాన్ ను ఆడేసకుంటున్న ఎంపీలు, ప్రజలు

పాకిస్తాన్ ప్రభుత్వంపై అక్కడి ప్రజల్లోనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. పార్లమెంట్ ఎంపీలు ప్రభుత్వాన్ని చెడుగుడు ఆడుకుంటున్నారు. తాజాగా మహిళా ఎంపీ జరీన్ రియాజ్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆమె పాకిస్తాన్ పార్లమెంట్‌లో జరిగిన చర్చలో ఖ్వాజా ఆసిఫ్ చేతకాని తనాన్ని ప్రశ్నించారు. ప్రధానంగా భారత్-పాకిస్తాన్ మధ్య ఇటీవలి ఉద్రిక్తతలు, ముఖ్యంగా పహల్గాం దాడి , "ఆపరేషన్ సింధూర్" సందర్భంలో పాకిస్తాన్ రక్షణ వైఫల్యాలపై ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. జరీన్ రియాజ్ తన ప్రసంగంలో తీవ్రమైన స్వరంతో కఠిన సత్యాలు చెప్పారని సోషల్ మీడియాలో ప్రశంసలువస్తున్నాయి.పాకిస్తాన్ సైనిక సామర్థ్యం భారత్‌తో పోలిస్తే బలహీనంగా ఉందని, దీర్ఘకాల యుద్ధంలో పాకిస్తాన్‌కు విజయావకాశాలు తక్కువని ఆమె స్పష్టం చేశారు. పాకిస్తాన్ సైన్యం బలహీనతలు, ఆర్థిక అస్థిరత, మరియు బలూచిస్తాన్ వంటి అంతర్గత సమస్యలను ఆమె లేవనెత్తినట్లు తెలుస్తోంది. ఈ విషయాలు పాకిస్తాన్ పార్లమెంట్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.విపక్ష పార్టీలకు చెందిన వారు పాకిస్తాన్ ప్రధానిని తప్పు పట్టడానికి ఏ మాత్రం వెనుకాడటం లేదు. షహబాజ్ షరీఫ్.. మోదీపేరు ఎత్తడానికి భయపడుతున్నారని మండిపడుతున్నారు. పిరికి ప్రధాని అని విమర్శలు గుప్పిస్తున్నారు. మాజీ సైనికాధికారి అయిన ఎంపీ.. పాకిస్తాన్ ను దేవడే కాపాడాలని కన్నీళ్లు పెట్టుకున్న దృశ్యాలు ఇప్పటికే వైరల్ అయ్యాయి. ఓ వైపు ప్రభుత్వం సమర్థంగా వ్యవహరించలేకపోతోంది. ఉగ్రవాదులకు మద్దతుగా లేమని కూడా చెప్పలేకపోతున్నారు. ఈ క్రమంలో పార్లమెంట్ ప్రభుత్వ పరువు తీస్తున్నారు విపక్ష ఎంపీలు.సమాధానం చెప్పలేకపోతోంది అక్కడి ప్రభుత్వం.

## 'ఇకపై ఉగ్ర చర్యలను యుద్ధంగానే పరిగణిస్తాం'

భారత్ - పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. దేశంలో ఎప్పుడైనా (భవిష్యత్తులో) ఉగ్రదాడులు జరిగినా.. వారికి మద్దతుగా నిలిచినా, దాన్ని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత ప్రభుత్వం ప్రకటించింది. చర్యకు, ప్రతిచర్య గట్టిగానే ఉంటుందని హెచ్చరించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని తన నివాసంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ సిబ్బంది చీఫ్, త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి భద్రతా సమావేశానికి అధ్యక్షత వహించిన కొద్దిసేపటికే ఈ ప్రకటన వెలువడింది. కాగా తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూనే ఉన్నారు. పాకిస్తాన్ 26 భారత స్థావరాలపై దాడి చేసినందుకు ప్రతిస్పందనగా శనివారం తెల్లవారుజామున పాకిస్తాన్‌లోని నాలుగు వైమానిక స్థావరాలపై భారతదేశం దాడులు చేసిన తరువాత ఈ సమావేశం జరిగింది. భారత్.. పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య జరుగుతున్న పరిణామాల గురించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియాకు వివరించారు.



## దేశ రక్షణ కోసం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాం



**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్తాన్ ల మధ్య కాల్పుల విరమణకు అంగీకారం కుదిరింది. శనివారం సాయంత్రం ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్వీట్ చేశారు. అనంతరం దీన్ని భారత కూడా ధృవీకరించడంతో ఇరు దేశాలు యుద్ధానికి ముగింపు దొరికింది. అనంతరం ఇండియన్ ఆర్మీ.. ప్రెస్ మీట్ నిర్వహించింది. ' దేశ రక్షణ కోసం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాం. ఇరు దేశాల యుద్ధంలో పాక్ ఆర్మీకి భారీ నష్టం వాటిల్లింది. పాక్ తప్పుడు కథనాలు ప్రచారం చేసింది. భారత్ ఎయిర్ బేస్ పై దాడి చేసినట్లు అసత్య ప్రచారం చేశారు. పాక్ చెప్పినట్లు.. భారత్ ఆర్మీకి ఏమీ నష్టం జరగలేదు. భారత సైన్యం.. పాక్ ఆర్మీ బేస్ లను ధ్వంసం చేసింది. భారత్ పై కవ్వింపు చర్యలకు దిగి, పాక్ తీవ్రంగా నష్టపోయింది. ఎల్‌ఓసీ దగ్గర పాక్ తీవ్రంగా నష్టపోయింది. బారత్, పాక్ ల మధ్య ఒప్పందం కుదిరింది.

### భారత్-పాక్‌ల మధ్య కాల్పుల విరమణ

భారత్-పాకిస్తాన్‌లు కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అధికారికంగా పేర్కొన్నారు. సాయంత్రం(శనివారం, మే10) 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమలులోకి వచ్చినట్లు ఆయన వెల్లడించారు.ఈ రోజు మధ్యాహ్నం 3.35 గంటలకు పాక్ %ణ+మీ%.. భారత్ %ణ+మీ%కు ఫోన్ చేసి కాల్పులు విమరణ చేయాలని కోరినట్లు మిస్రీ పేర్కొన్నారు. పాకిస్తాన్ అభ్యర్థనతో.. భారత్ కాల్పుల విరమణకు అంగీకరించినట్లు చెప్పారు. కాగా ఎల్లుండి (సోమవారం, మే 12) మధ్యాహ్నం 12 గంటలకు ఇరుదేశాల మిలటరీ జనరల్స్ మధ్య చర్చలు జరుగుతాయని ప్రకటించారు.

## మే 27నే కేరళకు నైరుతి రుతుపవనాలు



**ఢిల్లీ:** ఈసారి దేశంలోకి నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందే ప్రవేశించనున్నాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించడం ద్వారా దేశమంతటా వర్షాలు మొదలవుతాయి. జులై 8 నాటికి ఇవి దేశమంతా విస్తరిస్తాయి. మళ్లీ వాయవ్య భారతం నుంచి సెప్టెంబరు 17తో రుతుపవనాల ఉపసంహరణ మొదలై అక్టోబరు 15 నాటికి ముగుస్తుంది. ప్రస్తుతం ఇవి జూన్ 1 కంటే ముందుగా మే 27న కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం ప్రకటించింది. గతేడాది మే 30న రాగా.. 2023 జూన్ 8న, 2022 మే 29న దేశంలోకి ప్రవేశించాయి. ఈ సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసే ఎల్‌నినో పరిస్థితుల అవకాశాన్ని సైతం తోసిపుచ్చింది. మన దేశంలో 52% నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి, దేశ జీడీపీకి 18.2 శాతం తోడ్పాటుకు ఇది ఎంతో ముఖ్యం.

## రూ.300 కోట్లతో లక్నోలో బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్




**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్, ఇతర రక్షణ ప్రాజెక్టులు ఆదివారం ప్రారంభం కానున్నాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా వీటిని ప్రారంభిస్తారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.300 కోట్ల వ్యయంతో సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్‌ను నిర్మించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ మే 11న ఢిల్లీ నుంచి వర్చువల్‌గా దీనిని ప్రారంభిస్తారు. అలాగే ఏరోస్పేస్, రక్షణ రంగాలకు పదార్థాలను ఉత్పత్తి చేసే టైటానియం, సూపర్ అల్లాయ్స్ మెటీరియల్స్ ప్లాంట్ (స్ట్రాటజిక్ మెటీరియల్స్ టెక్నాలజీ కాంప్లెక్స్) నిర్మాణానికి శంకుస్థాన చేస్తారు. ఈ కాంప్లెక్స్‌లో డిఫెన్స్ టెస్టింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సిస్టమ్ (డీటీఐఎస్)ను కూడా అభివృద్ధి చేస్తారు. కాగా, 2021 డిసెంబర్‌లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం 80 ఎకరాల భూమిని ఉచితంగా ఇవ్వడమేగాక నిర్మాణ పురోగతిని నిశితంగా పరిశీలించిందని ఉత్తరప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌వేస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏసీఈవో శ్రీహరి ప్రతాప్ షాహి తెలిపారు. కేవలం 3.5 సంవత్సరాలలోపు ఈ ప్రాజెక్ట్ పూర్తైందని చెప్పారు. లక్నో నోడ్ ఇతర రక్షణ పరికరాలను కూడా ఉత్పత్తి చేస్తుందని, నగరంతోపాటు రాష్ట్రానికి రక్షణ రంగంలో కొత్త గుర్తింపును ఇస్తుందని అన్నారు. మరోవైపు తమిళనాడు తర్వాత దేశంలో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేసిన రెండవ రాష్ట్రం ఉత్తరప్రదేశ్.

# సరిహద్దుల్లో ఉద్రిక్తత



**హైదరాబాద్:** యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయామని.. తమను ఆదుకోవాలని, కశ్మీర్ నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు షేర్-ఇ-కాశ్మీరీ వ్యవసాయ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం యూనివర్సిటీకి చెందిన ఏపీ, తెలంగాణ విద్యార్థులు శనివారం లేఖ రాశారు.ఎ ంటనే కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. జిల్లా కలెక్టర్, వర్సిటీ డీన్‌తో బండి సంజయ్ మాట్లాడారు. తక్షణమే సురక్షిత ప్రాంతానికి తరలించాలని బండి సంజయ్ కోరారు. ఏపీ, తెలంగాణకు చెందిన 23 మంది విద్యార్థులను జమ్మూకశ్మీర్ యంత్రాంగం తరలిస్తున్నారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో జమ్మూ కశ్మీర్ లోని యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయి ఆందోళనకు గురవుతున్న తెలుగు విద్యార్థులను జమ్మకశ్మీర్ అధికార యంత్రాంగం సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమైంది. తెలంగాణ, ఏపీకి చెందిన మొత్తం 23 మంది విద్యార్థులు కశ్మీర్ యుద్ధ ప్రాంతం నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జమ్మూ కశ్మీర్ లోని షేర్-ఇ-కాశ్మీరీ వ్యవసాయ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 23 మంది తెలుగు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. గత కొద్దిరోజులుగా పాకిస్తాన్ డ్రోన్ల సాయంతో, క్షిపణులతో కశ్మీర్‌లోని ప్రజలు నివసిస్తున్న ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్మీ శిబిరాలపై దాడి చేస్తుండటంతో ఆ ప్రాంత ప్రజలంతా తీవ్రమైన భయాందోళనల్లో ఉన్నారు. ఎప్పుడు ఏమవుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీనికితోడు అక్కడి ఎయిర్ పోర్టులు మూసివేయడంతో అక్కడ చదువుకుంటున్న తెలుగు విద్యార్థులు బయటకు రాలేక ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో తమ దుస్థితిని వివరిస్తూ 23 మంది తెలుగు విద్యార్థులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు లేఖ రాశారు.

పరిస్థితి భయానకంగా ఉంది.. సాయం చేయండి...

'మేము యుద్ధ ప్రాంతంలో చిక్కుకుని ఉన్నాం. మేం చదువుకునే విశ్వవిద్యాలయాల్లోనే ఉన్నప్పటికీ ఇక్కడి పరిస్థితి వేగంగా దిగజారిపోతోంది. పరిస్థితి భయానకంగా ఉంది. విమాన సేవలు నిలిపివేయడంతో మేము జమ్మూ కశ్మీర్ నుంచి బయటకు వెళ్లలేకపోతున్నాం. ఈ ప్రమాదకర ప్రాంతం నుంచి మమ్మల్ని తక్షణమే తరలించి ఆదుకోండి' అని విద్యార్థులు అభ్యర్థించారు. ఆ లేఖను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత జిల్లా కలెక్టర్, %బాఖఖాబాబా% వర్సిటీ డీన్‌లతో మాట్లాడి తెలుగు విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచనతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం 23 మంది విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టింది.

# ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పారు

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా భారత సైన్యం వీరోచితంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవాదుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా పోరాటం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థైర్యం, శక్తి, విజయం కలగాలని ఇవాళ(శనివారం) బషీర్‌బాగ్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భారతదేశానికి మద్దతుగా భక్తులు నినాదలు చేశారు. జై శ్రీ రామ్.. జై రామ్ లక్ష్మణ్ జానకి.. జై బోలో హనుమాన్‌కి.. జై భవానీ.. జై శివాజీ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. దేశ భద్రత కోసం పోరాడుతున్న యోధుల రక్షణకు అమ్మవారి ఆశీర్వాదం కలగాలని కిషన్‌రెడ్డి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పహల్గామ్‌లో అమాయకులైన 26 మంది భారత పౌరులను పాకిస్తాన్ ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చిచంపారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయాలని పాకిస్తాన్ కుయుక్తులు పన్నుతోందని ధ్వజమెత్తారు. మన దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బతీయాలని, దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని పాకిస్తాన్ చాలా ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. గతంలో భారత సైనికులు, పౌరులను కిరాతకంగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హత్యచేశారని




మండిపడ్డారు. హైదరాబాద్‌లో కూడా లుంబినీ పార్కు, కోఠిలోని గోకుల్ చాట్, దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయ పరిసరాల్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు జరిపి చాలామందిని పొట్టనబెట్టుకున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశ అమాయకులైన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులు జరుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మన దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండిస్తున్నారని చెప్పారు. భారత సైనికులకు అండగా నిలబడ్డారని తెలిపారు. దేశ భద్రత కోసం పోరాటం చేస్తున్న భారత సైనికులకు మద్దతుగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతి గ్రామం, మండలం, జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక ర్యాలీలు నిర్వహించాలని తెలుగు రాష్ట్రాల ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత సైనికులకు మరింత ఆత్మస్థైర్యం కల్పించేలా ప్రజలు సంఘీభావాన్ని తెలియజేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఎడారిగా మారుతున్న మూసీ ప్రాజెక్టు

**నల్గొండ :** నాగార్జునసాగర్ ప్రాజెక్టు తర్వాత ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో అతిపెద్ద ప్రాజెక్టు మూసీకి ముప్పు పొంచి ఉంది. ఓవైపు మూసీ జలాశయానికి పూడిక ముప్పు ముంచుకొస్తుండగా.. మరోవైపు జలాశయ నీటి సామర్థ్యం తగ్గి ఆయకట్టు విస్తీర్ణం తగ్గిపోయింది.ఉమ్మడి పాలకులకు తోడు.. గత బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం పుణ్యమం టూ మూసీ ప్రాజెక్టు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యింది. పలుమార్లు ప్రాజెక్టు గేట్లు వరద నీటికి కొట్టుకుపోయిన నీరంతా సముద్రం పాలయ్యింది. 42వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మిం చిన మూసీ ప్రాజెక్టు నేడు శిథిలావస్థకు చేరుకుంటోంది.ఏటా వరద నీటికి భారీగా మట్టి వచ్చి ప్రాజెక్టులోకి చేరుతోంది. ఇటీవల కేంద్ర జలసంఘం నిర్వహించిన సర్వేలోనూ మూసీ ప్రాజెక్టు 15 శాతానికి పైగా పూడిపోయినట్టు నివేదికతో సహా బహిర్గతం చేసింది. నిజానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా నిండా ఉద్దండ నేతలే ఉన్నా.. మూసీ ప్రాజెక్టుపై మాత్రం శీతకన్ను వీడడం లేదు. మరోవైపు ప్రాజెక్టులో నీటి సామర్థ్యం తగ్గి రైతాంగం భారీగా నష్టపోతున్నా.. అధికారులు, ప్రజాప్రతినిధులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు.మూసీ ప్రాజెక్టు నిర్మాణంలో అప్పట్లో మంచి టెక్నాలజీ వినియోగించారు. ప్రాజె క్టుకు గేట్ల కింది భాగంలో 10 స్కవర్ గేట్లను ఏర్పాటు చేశారు. వరద నీటిరూపంలో ప్రాజెక్టు గేట్ల వద్దకు చేరే మట్టి, బురదను స్కవర్ గేట్లు ఎత్తి బయటకు పంపే వీలు ఉంటుంది. అయితే 1987లో మూసీకి వచ్చిన వరద తాకిడికి 8వ నంబర్ స్కవర్ గేటు పూర్తిగా కొట్టుకుపోయిందిశిథిలావస్థకు చేరిన 10 స్కవర్ గేట్లను కాం క్రీట్తో పూర్తిగా మూసేయడంతో అప్పటికీ సమస్య తీరిపోయింది. కానీ ప్రాజెక్టు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని చెప్పాలి. వాస్తవానికి రంగారెడ్డి జిల్లా వికా రాబాద్ అడవుల్లో మొదలై.. హైదరాబాద్, భువనగిరి, నల్లగొండ జిల్లాల మీదుగా సూర్యాపేటకు వచ్చి చేరుతుంది.పైప్రాంతంలోని వరద నీటితో పాటు ఉపనదులు, వాగులు వంకల్లోని ఇసుక, మట్టి కొట్టుకుని ప్రాజెక్టులోకి భారీగా చేరు తుంది. ఈ పరిస్థితిని అప్పట్లోనే అంచనా వేసిన నిపుణులు మూసీ ప్రాజెక్టుకు స్కవర్ గేట్లు ఏర్పాటు చేశారు. కానీ గత పాలకులు వాటిని పట్టించుకోకుండా కాంక్రీట్తో



స్కవర్ గేట్లను మూసేయడంతో సిల్ట్ బయటకు పోయే పరిస్థితి లేకపోయింది. దీంతో మూసీ ప్రాజెక్టు ఏటేటా పూడిపోతోంది.మూసీ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడ, నల్లగొండ నియోజకవర్గాల పరిధిలోని 40 గ్రామాలకు చెందిన 41,800 ఎకరాల్లో ఖరీఫ్ వరి సాగుకు నీటిని అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నారు.అయితే ఆ సమయంలో ఆశించిన మేరకు వరద ప్రాజెక్టుకు చేరకపోవడంతో 1973లో దీన్ని యాసంగిలో ఆరుతడి పంటలకు నీటిని అందించే ప్రాజెక్టుగా మార్చిన అధికారులు సాగు విస్తీర్ణాన్ని 33వేల ఎకరాలకు కుదించారు. నిజానికి ఈ ప్రాజెక్టు నిర్మించిన మొదట్లో సదరు 4 నియోజకవర్గాల్లోని 45వేల ఎకరాలకు సాగునీరు, సూర్యాపేట పట్టణానికి తాగునీటిని అందించిన ఘన చరిత్ర ఉన్న ఈ ప్రాజెక్టులో పూడిక చేరడంతో ప్రస్తుతం కేవలం 30వేల ఎకరాలకు సైతం నీటిని అందించలేని దుస్థితికి చేరింది. పూడికతో నిండి ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యాన్ని కోల్పోయింది.మూసీ ప్రాజెక్టులో పూడిక తొలగిస్తే.. దాదాపు 15వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం దక్కుతుంది. కొత్త ప్రాజెక్టులు నిర్మించడం కంటే.. ఉన్న ప్రాజెక్టులను కాపాడుకుంటే.. ఎన్నో వ్యయప్రయాసలు తప్పుతాయని రైతాంగం అభిప్రాయపడుతోంది.కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) గతేడాది హైడ్రోగ్రాఫిక్, రిమోట్ సెన్సింగ్ సాంకేతికతతో నిర్వహించిన సర్వే మూసీకి పూడిక ముప్పును హెచ్చరించింది. దేశవ్యాప్తంగా 87జలాశయాలు పూడిక కారణంతో వేగంగా నీటినిల్వ సామర్థ్యాన్ని కోల్పోతున్నాయని పేర్కొన్న సీడబ్ల్యూసీ సర్వేలో తెలంగాణలోని ఉస్మాన్సాగర్తో పాటు మూసీ జలాశయం ఉన్నాయి.మూసీ జలాశయంలో ఇప్పటికే 15.32శాతం మేర సెడిమెంటేషన్(పూడిక) ఉందని పరిరక్షణ చర్యలు తప్పనిసరని ఈ సర్వే సూచించింది. 4.46టీఎంసీల నీటినిల్వ సామర్థ్యంతో నిర్మితమైన మూసీ నిర్మించిన నాటి నుంచి 2024వరకు 0.74టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయి ప్రస్తుత నీటినిల్వ సామర్థ్యం 3.72టీఎంసీలకు పడిపోయిందని పేర్కొంది. మూసీలో పూడిక తొలగింపు, పరిరక్షణ చర్యలు చేపట్టకుంటే 2084నాటికి జలాశయ సామర్థ్యం ఒక టీఎంసీ మేర తగ్గిపోతుందని హెచ్చరించింది.

## యుద్ధప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు



**హైదరాబాద్:** సీతారామ ఎత్తిపోతల పథకంతో పాటు సీతమ్మ సాగర్ ఆనకట్టను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పనుల పురోగతికి సంబంధించిన అంశాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి హైదరాబాద్ జలసౌధలో ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. ఇల్లందుకు సాగునీరు అందించే విషయమై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యను కూడా సమావేశానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనుమతులు, పనుల పురోగతి, భూసేకరణ, సంబంధిత అంశాలపై ఇంజినీర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. సమస్యలుంటే పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని ఇంజినీర్లను ఆదేశించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపాదించిన తరహాలో ఇల్లందు మీదుగా నీరు ఇస్తే జిల్లా మొత్తానికి ప్రయోజనకరంగా ఉంటుందని గుమ్మడి నర్సయ్య మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డిజైన్ ప్రకారం ముందుకెళ్తూ.. అవసరమైన చోట లింక్ కెనాల్ ద్వారా పనులు చేపట్టవచ్చని ఇంజినీర్లకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో సీతారామ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు జరగలేదన్న మంత్రి ఉత్తమ్ కుమార్.. కాంగ్రెస్ ప్రభుత్వ కృషితో నీటి కేటాయింపులు జరిగాయని మరోసారి తెలిపారు. సీతమ్మ సాగర్ పనులను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలు రూపొందించామని.. పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తామన్నారు.

## భారత సైన్యం పోరాటం అద్భుతం

**సిద్దిపేట :** పాకిస్తాన్‌లో ఉగ్రవాదులను ఏరి వేయడానికి భారత సైన్యం అద్భుతంగా పోరాటం చేస్తోంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశంసించారు. పహల్గాంలో అమాయకులైన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం కలిచివేసిందన్నారు. సిద్దిపేటలో శ్రీశ్రీశ్రీ దుర్గా ప్రసాద్ స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీ సంతోషిమాత దేవాలయంలో 108 హోమ కుండాలతో హనుమాన్ యజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఈ హోమంలో పాల్గొన్న భక్తులందరికీ పేరుపేరునా నమస్కారం. దుర్గాప్రసాద్ స్వామీజీ చేతుల మీదుగా ఈ హోమం సిద్దిపేటలో జరగడం చాలా సంతోషంగా ఉంది. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని, భారతదేశంలో శాంతి నెలకొలపాలని దుర్గాప్రసాద్ స్వామీజీ ఆశీస్సులతో చేసే ఈ హోమం ఫలించాలని కోరుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రం సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను. మన సైనికులకు బలాన్ని అందించి, ఉగ్రవాదులపై విజయం సాధించాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. తెలంగాణలో ఈ భక్తి కార్యక్రమం మొట్టమొదటగా సిద్దిపేటలో ప్రారంభించడం జరిగిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ముఖ్యంగా యువతను భక్తి మార్గంలో నడిపించడానికి, సక్రమంగా క్రమశిక్షణతో నడిచేందుకు ఈ హనుమాన్ దీక్ష ఉపయోగపడుతోంది. కొంతమంది యువత దీక్ష పట్టిన సమయంలో మండుతున్న ఎండలో చెప్పులు లేకుండా తిరుగుతుంటారు.వారు భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు. ప్రజలు చెడు మార్గాన్ని అనుసరించకుండా, మంచి మార్గంలో వెళ్లడానికి ఇలాంటి వారు స్ఫూర్తిగా నిలుస్తారు. భగవంతుని పూజిస్తూ, తల్లిదండ్రులను పూజిస్తూ, కష్టాన్ని నమ్ముకుని జీవితంలో పైకి రావాలి అని హరీశ్‌రావు అన్నారు. ఈ రోజు సాయంత్రం సిద్దిపేట క్యాంప్ ఆఫీస్‌లో దుర్గాప్రసాద్ స్వామీజీ ఆధ్వర్యంలో భిక్ష, భజన కార్యక్రమం ఉంది. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీ అందరినీ కోరుతున్నాను. ప్రతి సంవత్సరం కోమటి చెరువులో తెప్పోత్సవం చేసుకుంటున్నాం. తెప్పోత్సవం అంటే ఎక్కడో విజయవాడలో లేదా ఇంకెక్కడో చూసేవాళ్లం. ఇప్పుడు కాళేశ్వరం నీళ్లతో కోమటి చెరువును నింపి, గోదావరి నీళ్లలో తెప్పోత్సవం చేసుకుంటున్నాం. ఈ సారి కూడా సిద్దిపేట కోమటి చెరువులో అద్భుతంగా తెప్పోత్సవం నిర్వహించుకుందాం అని హరీశ్‌రావు అన్నారు.

## పట్నంలో పుట్టగొడుగుల్లా ప్రైవేటు ఆస్పత్రులు..

-మొదటిపేజీ తరువాయి

వసూళ్లు చేస్తూ అమాయకపు ప్రజలను నిండా ముంచుతున్నారు. దీనిపై స్పందించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తోంది. పట్టణంలో సుమారు 20 వరకు ప్రైవేటు దవాఖాలను నెలకొల్పి వాటిలో స్టాప్ నర్సుల ద్వారా చికిత్సలు నిర్వహించి అమాయకులను బలి తీసుకుంటున్నారు. ఇటీవల ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని మంచాల రోడ్డులోగల విజయలక్ష్మి ఆస్పత్రిలో ఓ మహిళకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిర్వహించగా, అది వికటించింది. ఆ సంఘటన మరువకముందే నగరంలో ఉన్న వైద్యూరాలు.. స్టాఫ్ నర్సుల చేత వాట్సప్‌కాల్‌లో వైద్య చికిత్సలు చేయించటం ద్వారా ఓ తల్లి కడుపులోనే ఇద్దరు కవలల పిల్లలు మృతిచెందారు.

**ప్రైవేటు దవాఖానల్లో కొనసాగుతున్న భ్రూణహత్యలు**

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గతంలో ఓ ప్రైవేటు దవాఖానలో డెలవరీ కోసం వచ్చిన ఓ గిరిజన మహిళ ఆడ శిశువుకు జన్మనిచ్చింది. అప్పటికే ఆ మహిళకు ఇద్దరు ఆడపిల్లలు ఉండటంతో తనకు మగబిడ్డ కావాలనుకుంటే ఆడబిడ్డ పుట్టిందని, ఈ బిడ్డను నేను సాకలేనని చెప్పటంతో ఆ ఆస్పత్రి యాజమాన్యం ఆడబిడ్డను ఇతరులకు విక్రయించేందుకు సహాయంచేసింది. దీంతో వైద్యారోగ్యశాఖ అధికారులు ఆ దవాఖానను సీజ్ చేశారు. మళ్లీ రెండు నెలల తర్వాత అదే వైద్యులు పేరుమార్చి దవాఖానాను కొనసాగిస్తున్నారు. ఇలాంటి ఘటనలు ఇబ్రహీంపట్నంతోపాటు యాచారం మండలం మాల్‌లోని పలు ప్రైవేటు హాస్పిటళ్లలో కడుపులోనే ఆడబిడ్డలను చిదిమేస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గిరిజన తండాల్లోని ఆర్ఎంపీ డాక్టర్ల ద్వారా ఈ ఆస్పత్రులకు రెఫర్ చేయించుకుని ఆడబిడ్డలు ఉంటే కడుపులోనే చిదిమేస్తున్నారని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవల్సిన వైద్యారోగ్యశాఖ అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవటం లేదని గ్రామీణప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు.

**ప్రైవేటు ఆస్పత్రికి పోతే భయం.. భయం..**

ఓవైపు ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన వైద్య చికిత్సలు నిర్వహించటంలేదు, వైద్యులు కూడా సకాలంలో అందుబాటులోకి రాకపోవటంతో చేసేదేమీలేక ప్రజలు ప్రైవేటు ఆస్పత్రులను సంప్రదిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యులు లక్షల ఫీజులు వసూళ్లు చేస్తూ పేదప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అర్హతలేని వైద్యులతో వైద్య చికిత్సలు నిర్వహిస్తూ%ౌా% ఆస్పత్రుల్లోనే మెడికల్ షాప్‌లను ఏర్పాటు చేసుకుని, అవసరం లేని మందులు రాసి వేలల్లో డబ్బులు వసూళ్లుచేసి మళ్లీ తిరిగి అవే మందులు మెడికల్‌షాప్‌కి తీసుకెల్లి విక్రయిస్తున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలొస్తున్నాయి. ఇలాంటి వాటిపై ఓ కన్నేసి చర్యలు తీసుకోవల్సిన ప్రభుత్వ అధికారులు కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోవటంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**అందుబాటులో ఉండని వైద్యులు..**

ప్రైవేటు ఆస్పత్రులను స్థాపించిన వైద్యులు, యాజమాన్యాలు అందుబాటులో ఉండరు. ఇక్కడ ఆస్పత్రిని ఏర్పాటుచేసి వారు నగరంలోని పెద్దపెద్ద దవాఖానాల్లో చికిత్సలు నిర్వహిస్తుంటారు. ఇక్కడ ఎమర్జెన్సీగా ఎవరైనా వైద్యంకోసం వస్తే నగరం నుంచే ఆన్‌లైన్‌లో ఇక్కడ ఉన్న అనుభవం లేని నర్సులతో చికిత్సలు చేయిస్తున్నారు. దీంతో ఎంతోమంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. అలాగే, గంటల తరబడి వైద్యుల కోసం నిరీక్షించి.. నిరీక్షించి ప్రాణాలు పోగొట్టుకోవల్సిన పరిస్థితులు కూడా దాపురిస్తున్నాయి. ఒకరిపేరున ఆస్పత్రి ఏర్పాటుచేస్తారు. ఆయన ఎవరో కూడా ఇక్కడ ఉండరు. అర్హత ఉన్న ఓ వైద్యుని పేరున ఆస్పత్రి ప్రారంభించి ఆయనకు ఎంతో కొంత ముట్టచెప్పి.. ఇక్కడ ఆస్పత్రిని మాత్రం అర్హతలేని నర్సులతో, ఆర్ఎంపీ డాక్టర్లతో నిర్వహిస్తున్నారు. ఇలాంటి వారిపై పూర్తి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, అర్హతలేని ఆస్పత్రులను తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సంపాదకీయం

## ఉగ్రవాదానికి ఊతం.. పాకిస్తాన్ పతనం


స్వాతంత్ర్యం తర్వాత కూడా భారతదేశానికి శత్రుబాధలు తప్పలేదు. అప్పటి ఆల్ ఇండియా ముస్లింలీగ్ నాయకుడు మహ్మద్అలీ జిన్నా భారత్ నుండి ముస్లింలను వేరు చేసి ప్రత్యేక ముస్లిం దేశం కోసం ఒత్తిడి తేవడం జరిగింది. మత ప్రాతిపదికన 1947 ఆగస్టు 14 వ తేదీన ఇండియా విభజన జరిగి పాకిస్తాన్ ఏర్పడింది. పాకిస్తాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడి సుమారు 78 సంవత్సరాలు కావస్తున్నా, భారత్‌పై ఆ దేశం ఇంకా ప్రతీకారాలతో రెచ్చిపోవడం దేనికి సంకేతం? భారత్‌పాక్ మధ్య కుదిరిన సిమ్లా, లాహోర్ ఒప్పందాలు ఏమైనాయి? రక్తపాతంతో పాక్ ఇప్పటివరకు ఏం సాధించింది? తన శక్తికిమించిన ఆయుధాలను కొనుగోలుచేసి, అణ్వస్త్రాలను ప్రోదిచేసి, క్షిపణులకు పదును పెట్టి, ఉగ్రవాదులకు ప్రోత్సాహమిచ్చి, భారత ఉపఖండంలో శాంతికి విఘాతం కలిగిస్తున్న దాయాది దేశానికి ఒనగూడే ప్రయోజనమేమీ లేదు. ఇప్పటికే ఆర్థికంగా చితికిపోయి, అంతర్గత కలహాలతో కకావికలమైన పాక్ తన పొరుగుదేశం భారత్‌తో యుద్ధం చేసి, విజయం సాధించగలదనుకోవడం భ్రమ మాత్రమే. ఉగ్రవాదుల ఏరివేతకు భారత్ తలపెట్టిన ఒక చిన్న చర్యకే పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టింది. పహల్గాం నరమేధానికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్'ను చేపట్టింది. ఉగ్రవాదులను మట్టుపెట్టడంతో భారత్ శాంతిస్తుందని అంతా భావించారు. పాకిస్తాన్ తాను చేసిన పొరపాట్లతో భారత్‌ను రెచ్చగొట్టేలా చేసింది. తత్ఫలితమే పాక్ ప్రస్తుత పరిస్థితికి కారణం. గతంలో భారత్ పాక్ మధ్య అనేక సంఘర్షణలు జరిగాయి. కొన్ని సంఘర్షణలు యుద్ధాలకు దారితీసాయి. 1947- 48 మధ్య, 1965 లోను, 1971 లోను భారత్ పాక్ మధ్య తీవ్రమైన యుద్ధాలు జరిగాయి. ఇరు దేశాల మధ్య 1999లో కార్గిల్ యుద్ధం జరిగింది. భారత్‌తో తలపడిన ప్రతిసారి పాక్ పరాజయం పాలయింది. అయినా ఈ యుద్ధాల నుండి పాక్ గుణపాఠం నేర్చుకోలేదు. పైగా చైనా అండ చూసుకుని భారత్ సమగ్రతను దెబ్బకొట్టాలని పాక్ ప్రయత్నించడం సిగ్గుచేటు. గత నెలలో పవల్గాంలో ఉగ్రవాదులు అమాయకులను మతం పేరు చెప్పి చంపడాన్ని భారత్ తీవ్రంగా పరిగణించింది. పైగా భారత్‌కు హెచ్చరికలు జారీ చేసింది. ఇందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని భారత ప్రభుత్వం ప్రతినబూనింది. పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోకి చొచ్చుకుపోయిన భారత సైన్యం 9 ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేయడంతో సుమారు 100 మందికి పైగా కరడుగట్టిన ఉగ్రవాదులు హతమైనారు. ఈ దాడుల్లో కరడు గట్టిన తీవ్రవాది మసూద్ అజహర్ కుటుంబ సభ్యులంతా హతులవడం, కాందహార్ విమానం హైజాక్‌లోను, పార్లమెంట్, పఠాన్‌కోట్, పుల్వామా దాడుల్లోను ప్రధాన పాత్ర పోషించిన జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రముఖ నాయకుడు అబ్దుల్ రవూఫ్ అజార్ హతమవడం ఉగ్రవాదుల వెన్ను లో వణుకు పుట్టించింది. భారత్ ఇంతటి సాహసానికి ఒడిగట్టదనుకున్న పాక్ నేలవిడిచి సాము చేసింది. ఎల్ఓసి వెంబడి పాక్ కాల్పులు జరుపుతున్నది. పాక్ భారత దేశంలోని 15 నగరాలను టార్గెట్ చేసింది. నార్త్ నుంచి వెస్టన్ సరిహద్దు వరకు భారత్ మిలిటరీని మట్టుపెట్టడానికి పాక్ ఆర్మీ ప్రయత్నించింది. పాక్ మిస్సైళ్ళు, డ్రోన్లు భారత్ ముందు నిలవలేకపోయాయి. భారత్ ఎయిర్ ఢిఫెన్స్ వ్యవస్థ పాక్ దాడులను తిప్పికొట్టింది. భారత్ ఎయిర్ డిఫెన్స్‌ను లక్ష్యంగా చేసుకున్న పాక్‌కు బుద్ధి చెప్పడానికి భారత్ కూడా పాక్ ఎయిర్ ఢిఫెన్స్ ను టార్గెట్ చేయడం స్వాగతించాలి. రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలకు సంబంధించిన ఒప్పందాన్ని అప్పట్లో అమెరికా వ్యతిరేకించి, ఆంక్షలు విధించింది.ఇప్పుడు పాక్‌ను తిప్పికొట్టడానికి రష్యా ఆయుధాలు ఉపకరిస్తున్నాయి. పాక్ ఎంత ప్రమాదకరమో, భారత్‌కు రక్షణ ఎంత ముఖ్యమో అమెరికా ఇప్పటికైనా తెలుసుకోవాలి. చైనా, అమెరికాల వద్ద పాకిస్తాన్ కొనుగోలు చేసిన యుద్ధ విమానాలను భారత్ గగనతలంలోనే పేల్చేసింది. ఈ చర్యతో పాకిస్తాన్ త్రివిధ దళాలు కకావికలమై నాయి. ఎల్ఓసి వద్ద (నియంత్రణ రేఖ) ఇరుదేశాల సైన్యం మోహరించి ఉంది. భారత్ సైనికుల సాహసానికి పాక్ సైన్యం ప్రతీకార చర్యలకు దిగినా, భారత్ వ్యూహాలకు దాయాది దేశం బెంబేలెత్తిపోతున్నది. ఆపరేషన్ సిందూర్ పేరుతో జరుగుతున్న పాక్ ప్రేరిత ఉగ్రవాదుల ఏరివేత కార్యక్రమం క్రమేపీ ఇరుదేశాల మధ్య తీవ్రమైన యుద్ధానికి దారితీసే ప్రమాదముంది. పాక్ ఆర్మీ, సివిలియన్స్ జోలికి పోకుండా కేవలం ఉగ్రవాద పోస్టులను నిర్వీర్యం చేయడానికే పరిమితమైన భారత్‌ను పాక్ రెచ్చగొట్టింది. ఉగ్రవాదులతో తమకు సంబంధం లేదని వాదిస్తున్న పాక్ నాయకులు, మిలిటరీ పెద్దలు ఆపరేషన్ సిందూర్‌లో హతులైన ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరుకావడం, ఉగ్రవాద చర్యలకు సంఘీభావం ప్రకటించడం ద్వారా ప్రపంచం దృష్టిలో పాక్ దోషిగా నిలబడింది. ఉగ్రవాదులకు పాక్ ఇస్తున్న ప్రాధాన్యం గురించి ప్రత్యేకంగా ఇంతకంటే నిదర్శనమేముం టుంది?భారత్‌లోని పలు నగరాల ఎయిర్ ఫోర్టులను, ఎయిర్ బేస్ లను పాక్ టార్గెట్ చేసింది. యుద్ధ విమానాలతో విరుచుకుపడాలని ప్రయత్నించి, తప్పిదం చేసిన పాక్‌కు భారత్ తగిన గుణపాఠం చెప్పింది. లాహోర్, కరాచీల్లో నిప్పుల వర్షం కురిసింది. జమ్మూకశ్మీర్, ఉద్దంపూర్‌లపై పాక్ క్షిపణి దాడులను భారత్ తిప్పికొట్టింది. లాహోర్, ఇస్లామాబాద్, కరాచీ సియాల్ కోట్‌లను భారత్ టార్గెట్ చేసింది. పాక్ ఈ నగరాలను షట్‌డౌన్ చేసింది. పాక్ ప్రధాని పారిపోయినట్లుగా, బంకర్లలో దాకున్నట్టుగా వార్తలు వెలువడుతున్నాయి. భారత్ ప్రతీకారం ఈ విధంగా ఉంటుందని ఎవరూ ఊహించలేదు. టర్కీ తప్ప ప్రపంచదేశాలేవీ పాక్‌కు మద్దతుగా నిలిచే సాహసం చేయబోవు. ఇస్లామిక్ దేశాలు సైతం పాక్‌కు వ్యతిరేకంగా ఉన్నాయి. పాక్ దుర్మార్గాలు రుచించకపోవడమే కాకుండా భారత్‌తో గల వాణిజ్య సంబంధాలు కూడా ఇందుకు కారణం కావచ్చు. చైనా ప్రత్యక్షంగా పాక్‌కు మద్దతునీయకపోయినా, పరోక్ష సహకారం అందచేస్తుందనడంలో సందేహం లేదు. భారత్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలకు పాక్ మద్దతునిస్తున్నది. ఇందుకు పాక్ ఆక్రమిత కశ్మీర్ భూభాగం ఉగ్రవాదులకు స్వర్గధామంలా మారిందని భారత్ ఎప్పటి నుంచో ఐక్యరాజ్యసమితిలోను, ఇతర అంతర్జాతీయ సంస్థలకు మొరపెట్టుకుంటున్నా ప్రయోజనం లేకుండా పోయింది. జనరల్ జియా ఉల్ హక్ నుండి, ముషారఫ్ వర కు భారత్‌తో పాక్ పలు శాంతి ఒప్పందాలు చేసుకుంది. ఇరు దేశాల మధ్య సుహృద్భావం కోసం అప్పటి ప్రధాని వాజ్ పేయిా లాహోర్ బస్సు యాత్ర కూడా చేపట్టారు. అయినా ప్రయోజనం లేకుండాపోయింది. అన్ని ఒప్పందాలను పాక్ తుంగలో తొక్కింది. సరిహద్దుల వద్ద కాల్పులకు తెగబడుతూ, కవ్వింపులకు పాల్పడుతూ జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులను చొప్పించడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంతకాలం కశ్మీర్‌లో అలజడులు చెలరేగినా, వాస్తవాన్ని అర్థం చేసుకున్న కశ్మీర్ యువత క్రమేపీ తమ జీవితాలను బాగు చేసుకోవడానికి, ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నిస్తూ, ఉగ్రవాదం పట్ల విముఖత ప్రదర్శిస్తున్నది. కశ్మీర్‌లో టూరిజం వ్యాప్తిచెందుతూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ పరిస్థితిని అర్థం చేసుకుని, పాకిస్తానీయుల చర్యలపట్ల విసుగెత్తి భారత్‌లో ఉంటేనే తమకు మేలని కశ్మీర్ ప్రజలే కాకుండా పిఒకెలోని యువత కూడా భావిస్తున్నది. పాక్‌లోని బెలూచిస్తాన్, సింధు ప్రాంతాల ప్రజలు ఎందుకు పాకిస్తాన్‌పై తిరుగుబాటు బావుటా ఎగరేస్తున్నారో కశ్మీర్ ప్రజానీకం అవగతం చేసుకుంది.అభివృద్ధి బాటలో పయనిస్తున్న బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని ఖతం చేసి, ఎలా అరాచకాన్ని సృష్టిస్తున్నదో, పాక్ ప్రమేయంతో బంగ్లాదేశ్‌కు ఏ గతి పట్టిందో విదితమే. తాలిబాన్లతో అంటకాగిన పాకిస్తాన్‌కు ప్రస్తుతం అఫ్ఘానిస్తాన్ కు తీవ్రమైన శత్రుత్వం నెలకొంది. పాక్‌లో అంతర్యుద్ధం చెలరేగింది. పాక్‌లోని బలూచిస్తాన్, సింధ్‌లతో పాటు పాక్‌లోని పలు ప్రాంతాల ప్రజలు పాక్ పాలకులకు, సైన్యానికి వ్యతిరేకంగా తీవ్రమైన పోరు కొనసాగిస్తున్నారు. పాక్ పాలకులపై అక్కడి ప్రజలకు నమ్మకం లేదు. ప్రస్తుత భారత్- పాక్ సరిహద్దులు బాంబులతో దద్దరిల్లుతున్నాయి. పలుచోట్ల పాక్ ప్రతీకార దాడులకు తెగబడుతూ క్షిపణులను ప్రయోగిస్తున్నది. పాక్ క్షిపణులను భారత్ గగనతలంలోనే భస్మం చేస్తున్నది. జమ్మూ టార్గెట్‌గా పాక్ దాడులు చేస్తున్నది. పఠాన్ కోట్, శ్రీనగర్, జైసల్మీర్‌పై పాక్ డ్రోన్లను ప్రయోగించినా భారత్ వాటిని కుప్పకూల్చింది. ఏదిఏమైనప్పటికీ భారత దేశం గతంలో మాదిరిగా ప్రపంచ దేశాల ఒత్తిడికి లొంగకుండా పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను వశం చేసుకోవాలి.

# సాంకేతిక రంగ విజయాలు




భారతదేశంలో జాతీయ సాంకేతిక దినోత్సవం (జాతీయ సాంకేతిక పరిజ్ఞాన దినోత్సవం) ప్రతి సంవత్సరం మే 11న భారతదేశ సాంకేతిక పురోగతికి సూచకంగా నిర్వహించ బడుతుంది. భారతదేశం 1944 లో సొంత అణు కార్యక్రమాన్ని ప్రారంభించింది. క్రమానుగత పరిశోధన, ఆవిష్కరణల ద్వారా దేశంలో మొట్టమొదటి అణు పరీక్షలను 1974లో నిర్వహించారు. ఆ తర్వాత చాలా కాలానికి అంటే సుమారు 24 ఏళ్ల తర్వాత రెండవ అణు పరీక్షలు జరిగాయి. భారత సైన్యం 1998, మే 11న రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో రెండవ అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించారు. దీన్నే పోఖ్రాన్-×× (ఐదు న్యూక్లియర్ బాంబుల విస్ఫోటనాల పరీక్షల వరుస) అంటారు. అప్పటి ఏరోస్పేస్ ఇంజనీర్ డా.అబ్దుల్ కలాం నిర్వహించిన మన మొదటి దేశీయ విమానం హంస-3 పరీక్షలు, త్రిశూల్ క్షిపణులు, ఆపరేషన్లు విజయ వంతంగా పరీక్షించబడ్డాయి. ఈ విజయానికి గుర్తుగా భారత దేశాన్ని అణు దేశంగా ప్రకటించడమే కాకుండా మే 11వ తేదీని జాతీయ సాంకేతిక దినోత్సవంగా ప్రకటించి, అధికారికంగా సంతకం చేశారు. అలా జాతీయ సాంకేతిక దినం(టెక్నాలజీ డే)గా జరుపుకుంటున్నారు. అణుశాస్త్ర మరియు సాంకేతిక పరిజ్ఞానంలో అభివృద్ధి చెందిన దేశంగా మన దేశానికి గుర్తింపు తేవడంలో రాజా రామన్న పాత్ర అద్వితీయం. భారత దేశం శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంచలన విజయాలు సాధించడంలో, అద్భుతమైన ప్రగతిని సాధించడంలో కీలకపాత్ర వహించిన వారిలో డాక్టర్ రాజారామన్న ఒకరు. భారతదేశం అణుబాంబును తయారు చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. ఇందిరా గాంధీ హయాంలో భారత దేశం 1974 మే 18 తేదీన జరిపిన అణు పరీక్ష అప్పట్లో ఒక సంచలనం. దాని వెనక రామన్న కృషి అసమానం. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భారత దేశపు మొట్టమొదటి భూగర్భ అణు పేలుడులో రాజా రామన్న కీలక పాత్ర పోషించారు. అణు పేలుడు పరికరం తయారీకి వెళ్ళే వివిధ విభాగాలలో నైపుణ్యం ఉన్న అనేక బృందాలను ఆయన కలిసి తీసుకు వచ్చారు. రాజస్థాన్ ఎడారిలో పోఖ్రాన్ వద్ద జరిపిన ఈ అణు పరీక్ష ఫలితంగా అమెరికా, యూరోపియన్ దేశాలు ఇండియాపై ఆంక్షలు విధించాయి. ఇండియా పట్ల అణు అంటరాని తనాన్ని పాటించాయి. తాము ఒక పక్క అణ్వస్త్రాలను గుట్టలుగా పేర్చుకుంటూనే ఇండియా లాంటి మూడో ప్రపంచ దేశాలు అణ్వస్త్రాలు సమకూర్చు కోవడానికి వీలు లేదని శాసించాయి. భారత దేశ మొట్ట మొదటి అణు బాంబు నిర్మాణం దేశంలో కూడా రహస్యంగానే సాగింది. బాంబు రూపకల్పన, నిర్మాణం, పరీక్షలలో పాల్గొన్న రాజా రామన్న, పికె అయ్యంగార్, రాజగోపాల చిదంబరం, ఇతరుల నేతృత్వంలో 75 మంది శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల బృందం 1967 నుండి 1974 వరకు దీనిపై పనిచేసింది. 75 మంది శాస్త్రవేత్తలకు (బార్క్ అధిపతి రాజా రామన్న నాయకుడు) తప్ప భారత మంత్రులకు ఎవరికీ బాంబు నిర్మాణం అవుతున్న సంగతి తెలియదు. శాస్త్రవేత్తలు కాకుండా భారత ప్రధాని ఇందిరాగాంధి, ఆమె సలహాదారు మరియు అప్పటి మాజీ ప్రిన్సిపల్ కార్యదర్శి పి.ఎన్.హక్సర్, అప్పటి ప్రిన్సిపల్ కార్యదర్శి డి.పి.ధర్ లకు తప్ప రక్షణ మంత్రికి కూడా బాంబు సంగతి తెలియదు. 1972 సెప్టెంబరులో బార్క్ సందర్శించిన ఇందిర నోటిమాటతో బాంబు నిర్మాణానికి, పరీక్షకు ఆదేశాలు ఇచ్చారని భావించ బడింది. 1997లో డాక్టర్ రాజా రామన్న స్వయంగా పోఖ్రాన్ లో పేల్చింది అణు బాంబే అని చెప్పే వరకూ అధికారికంగా దాని గురించి తెలియక పోవడం గమనార్హం. ఇక 1998 మే 11న పోఖ్రాన్-×× పరీక్షల్లో ఐదు విస్ఫోటనాలు జరిగాయి, మొదటిది ఫ్యూజన్ బాంబు కాగా మిగిలినవన్నీ ఫిషన్ బాంబులు (అణువిచ్ఛిత్తి బాంబులు). ఆపరేషన్ శక్తి పేరిట ఒక ఫ్యూజన్ బాంబు, రెండు ఫిషన్ బాంబుల విస్ఫోటనంతో పరీక్షలు 1998 మే 11న ప్రారంభ మయ్యాయి. 1998 మే 13న అదనంగా మరో రెండు ఫిషన్ బాంబులు కూడా విస్ఫోటనం చేశారు. కొద్దిసేపటికి ఆనాటి భారత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి ఆధ్వర్యంలోని భారత ప్రభుత్వం ఒక పత్రికా సమావేశం నిర్వహించి భారతదేశం పూర్తి-స్థాయి అణ్వస్త్ర దేశమని ప్రకటించింది.ఈ పరీక్షల కారణంగా తర్వాత జపాన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు సహా పలు ప్రధాన దేశాలు భారతదేశంపై రకరకాల ఆంక్షలు విధించాయి. అలా భారత దేశం విజ్ఞాన శాస్త్ర మేధావుల అకుంఠిత కార్యదీక్ష అంకితభావం అన్నిటికీ మించి చిత్తశుద్ధితో చేసిన కృషి వల్ల శాస్త్ర సాంకేతిక రంగాల్లో గణనీయ అభివృద్ధి సాధించగలిగింది. నాటి రాతియుగం నుంచి నేటి రాకెట్ యుగం వరకు జరిగిన మానవ అభివృద్ధి పరిణామ క్రమంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన క్రమాభివృద్ధిదే కీలక పాత్ర. నేడు శాస్త్ర సాంకేతిక రంగమే ప్రపంచాన్ని శాసిస్తున్నది. అభివృద్ధి అంతా సైన్స్ పైనే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక విద్యా రంగంలో ...విషయ ప్రాధాన్యం నుంచి ఉత్పత్తి ప్రధాన విద్య దిశగా మార్పు చోటుచేసు కుంటోంది. ఇటీవలి కాలంలో భారత్‌లో సాంకేతిక విద్యా సంబంధ కళాశాలల సంఖ్య శరవేగంగా పెరిగింది. ఐఐటీలు, మరికొన్ని ప్రతిష్ఠాత్మక సంస్థలు మినహా దేశంలోని అత్యధిక శాతం ప్రైవేటు సాంకేతిక కళాశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించలేకపోతున్నాయి. పలక బలపం పెన్ను పెన్సిల్ బ్లాక్ బోర్డ్ కనుమరుగు అవుతూ, పాఠ్యపుస్తకాల స్థానంలో ఈబుక్స్, టాబ్ ల ద్వారా విద్యాబోధన జరుగుతున్న నేటి విద్యా వ్యవస్థలో, సాంకేతికత వలన అందరికి అందుబాటులోకి వచ్చింది. చెప్పేవారు ఉంటే, ఏ సమయంలోనైనా ఆన్ లైన్ ద్వారా విద్య అభ్యసించ వచ్చు. అయితే సమకాలీన, సమాజ పరిస్థితులకు అనుగుణంగా బహుళ అంశాల సమన్వయ కూర్పుతో కూడిన సెలబస్, విద్య అనివార్యంగా మారింది. నేర్చుకునే విద్యలో నాణ్యత ఉండాలి. మేధాపరమైన నైపుణ్యాలను విజ్ఞానాన్ని అభివృద్ధి పరచడమే ప్రధానం కావాలి. తద్వారా యువ మేధావులు... నాణ్యమైన విద్య ఆర్జించి, నైపుణ్యాలు సాధించి, అంతర్జాతీయ వ్యవస్థలో నూతన ఆవిష్కర్తలుగా, సమర్థ నిర్ణాయకులుగా భాసిల్లి సమాజాభి వృద్ధికి దోహదపడ గలుగుతారనేది నూటికి నూరుపాళ్లు నిజం.

# అసమాన నృత్యకళాకారిణి



ప్రముఖ నృత్య కళాకారిణి, పద్మ భూషణ్ పురస్కార గ్రహీత మృణాళినీ సారాభాయ్ పేరు శాస్త్రీయ నృత్య రంగంలో ఎరుగని వారు అరుదు. శాంతినికేతన్లో గురు రవీంద్రనాథ్ ఠాగూర్ దగ్గర విద్యాభ్యాసం చేసిన మృణాళిని భరత నాట్యం, మోహినీ యాట్టం, కథాకళి నాట్య రీతులలో శిక్షణ పొందారు. నాట్యకారిణిగానే కాదు, కవయిత్రిగా, రచయితగా, నృత్య దర్శకురాలిగా ఆమె ఖ్యాతి పొందారు. మృణాళినికి భరతనాట్యం పంచ ప్రాణం. నాట్యమే సర్వస్వం. నాట్యం కోసం జీవితంలో అసలు పెళ్లే చేసుకో కూడదని అనుకున్నారు. ఆమె కుటుంబానికి సన్నిహితులైన పరమాణు శాస్త్రవేత్త హోమీ జహంగీర్ భాభానే ... మరో శాస్త్రవేత్త విక్రమ్ సారాభాయ్‌ని మృణాళినికి పరిచయం చేశారు. విక్రమ్ ఆమెను కలిసిన తర్వాత ఆమె కూడా మారారు. తర్వాత... మృణాళిని విక్రమ్ పెళ్లి చేసుకున్నారు. మృణాళిని సారాభాయ్ (1918 మే 11 - 2016 జనవరి 20) భారతీయ సాంప్రదాయ నృత్య కళాకారిణి, నృత్య దర్శకురాలు, నృత్య గురువు. ఆమె "దర్పణ అకాడమీ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్"కు వ్యవస్థాపకురాలు. అహ్మదాబాదు లోని ఈ సంస్థలో నృత్య రీతులు, నాటకాలు, సంగీతం, తోలుబొమ్మపాటలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఆమె 18,000 మంది శిష్యులకు భరత నాట్యం, కథాకళిలలో శిక్షణ ఇవ్వడం సామాన్యమైన విషయం కాదు. మృణాళిని కేరళ లోని మాజీ పార్లమెంట్ సభ్యులు, సామాజిక కార్యకర్త అయిన అమ్ము స్వామినాథన్ కుమార్తె. ఆమె బాల్యం స్విడ్జర్లాండ్ లో గడిచింది. ఆమె "డాల్‌క్రోజ్" పాఠశాలలో తొలి పాఠాలుగా పశ్చిమాది నృత్య భంగిమలను నేర్చుకున్నారు... ఆమె శాంతి నికేతన్‌లో రవీంధ్ర నాథ్ ఠాగూర్ మార్గదర్శకత్వంలో విద్యాభ్యాసం చేశారు. అక్కడ జీవిత యదార్థాలను గ్రహించే అవకాశాలు కలిగాయి. తర్వాత ఆమె కొంతకాలం అమెరికా సంయుక్త రాష్ట్రాలకు వెళ్ళి... అమెరికన్ అకాడమీ ఆఫ్ ఫ్రెంచ్ ఆర్చివ్స్ ఇంటర్నేషనలాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమాడ్రామాటిక్ ఆర్ట్స్ లో చేరారు. తర్వాత భారత దేశానికి వచ్చి ఆమె దక్షిణాది సాంప్రదాయక నృత్యం అయిన భరతనాట్యాన్ని "మీనాక్షి సుందరంపిళ్ళై" ద్వారా, కథాకళి నృత్యాన్ని "తకఘి కుంచు కురూప్" ద్వారా శిక్షణ పొందారు.మృణాళిని 1948 లో దర్పణ అనే సంస్థను స్థాపించారు. ఒక సంవత్సరం తరువాత పారిస్ లో "థియేటర్ నేషనల్ డి చైల్లోట్" లో ప్రదర్శన ఇచ్చారు. మృణాళిని సుమారు మూడు వందలకు పైగా నాటకాలకు దర్శకత్వం వహించారు. ఆమె అనేక నవలలు, కవితలు, నాటకాలు, కథలు పిల్లల కోసం రచించారు. ఆమె గుజరాత్ రాష్ట్ర హాండీక్రాఫ్ట్స్ అండ్ హాండ్ లూం డెవలప్ మెంట్ సంస్థకు చైర్‌పర్సన్ గా, గాంధీ ఆశయాల ప్రోత్సాహం కోసం యేర్పడిన, సర్వోదయ ఇంటర్నేషనల్ ట్రస్ట్‌కు ఆమె ఒక ట్రస్టీగా కూడా ఉన్నారు. మృణాళిని సారాభాయ్ 1965లో పద్మశ్రీ, 1992 లో భారతదేశ విశిష్ట పురస్కారం పద్మభూషణ అవార్డును అందుకున్నారు. 1997 లో యు.కె లోని న్యూయాచ్ కు చెందిన అంగిలియా విశ్వ విద్యాలయం ఆమెకు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ఫ్రెంచ్ ఆర్చివ్స్ ఇంటర్నేషనలాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమా, మెడల్ అందుకున్న మొదటి వ్యక్తిగా చరిత్రలో నిలిచారు. 1990 లో పారిస్ లోని ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్ లో ఎగ్జిక్యూటివ్ కమిటీలో నామినేట్ చేయ బడ్డారు. 1994 లో న్యూఢిల్లీ లో సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని అందుకున్నారు. మెక్సికో ప్రభుత్వం నుండి బంగారు పతకాన్ని పొందారు. సాంప్రదాయిక నృత్య రంగంలో "మృణాళినీ సారాభాయ్ అవార్డ్ ఫర్ క్లాసికల్ ఎక్సలెన్స్" అవార్డును ప్రకటించింది. 2013లో కేరళ ప్రభుత్వ వార్షిక పురస్కారమైన నిషాగంధి పురస్కారానికి ఆమె మొదటి గ్రహీత. మృణాళిని కుటుంబీకులు పేరు మోసిన వారు కావడం విశేషం. ఆమె తండ్రి డా.స్వామినాథన్ మద్రాసు హైకోర్టులో పేరు పొందిన బారిష్టరు. మద్రాసు లా కాలేజీలో ప్రిన్సిపాల్‌గా పని చేశారు. అమె తల్లి అమ్ము స్వామినాథన్ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు. మాజీ ఎం.పీ. మృణాళిని సోదరి డా. లక్ష్మీ సెహగల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ లోని "రాణి ఆఫ్ ఝాన్సి రెజిమెంట్" విభాగానికి కమాండర్ గా ఉండేది. ఆమె సోదరుడు "గోవింద స్వామినాథన్" మద్రాసు హైకోర్టులో పేరుమోసిన న్యాయవాది. ఆయన మద్రాసు రాష్ట్ర (తమిళనాడు) కు అటార్నీ జనరల్ బాధ్యతలు కూడా నిర్వహించారు. మృణాళిని భర్త భారతీయ భౌతిక శాస్త్రవేత్త విక్రం సారాభాయ్ కాగా, భారతీయ అంతరిక్ష కార్యక్రమ పిత విక్రం సారాభాయ్ తన భార్యకు తన కెరీర్ ను పెంపొందించు కునేందుకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇచ్చారు. వారికి ఒక కుమారుడు కార్తికేయ సారాభాయ్, ఒక కుమార్తె మల్లికా సారాభాయ్ ఉన్నారు. కుమార్తె మల్లిక కూడా నృత్య కళాకారిణియే. మృణాళిని అహ్మదాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2016, జనవరి 21న మరణించారు.

# నిజాంపేట బిజెపి మండల అధ్యక్షుడిగా చిమ్మనమైన చంద్రశేఖర్





**నిజాంపేట,మే10(సూర్యరేఖ)** బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా చంద్రశేఖర్,ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు మల్లేశం గౌడ్ తెలిపారు.ఈ మేరకు శనివారం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రెండోసారి అధ్యక్షుడిగా నియమించినందుకు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు మల్లేశంగౌడ్,మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్,పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో నిజాంపేట లో పార్టీ నాయకులందరిని సమన్వయం చేస్తూ ముందుకెళ్తామని స్థానిక ఎన్నికలలో పార్టీ గెలుపుకు కృషి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## "టచ్ " ఆసుపత్రి ఉండగా ధీమా ఎందుకు



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే10 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా కేంద్రం బెల్లంపల్లి పార్కు గెట్ రోడ్డు మార్గంలో అద్భుతమైన పరికరాలతో గుండెపోటు రోగులకు అద్భుతమైన చికిత్స అందిస్తున్న "టచ్ " ఆసుపత్రి.గుండెపోటు వచ్చిన రోగులు మొదటి దశలోనే త్వరగా తమ ఆసుపత్రికి తీసుకువచ్చినట్లయితే 90 శాతం మెరుగైన చికిత్స అందించ డానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని కార్డియాలజిస్ట్ డాక్టర్ బి.రాజేష్ తెలిపారు.సరోజ గుండె గుండెపోటుతో తమ ఆసుపత్రికి రాగా పరీక్షలు జరిపిన అనంతరం పేషెంట్ కు హార్ట్ ఎటాక్ వచ్చిందని నిర్ధారించారు. గుండెలోని మెయిన్ రక్తనాళం 90 శాతం బ్లాక్ అయినట్టు తేలింది.కొన్ని హాస్పిటల్స్ ఓపెన్ హార్ట్ సర్జరీకి పంపిస్తారు కానీ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టచ్ ఆసుపత్రిలో ఐవస్ కెమెరా గైడింగ్ అనే అధునాతన మైన చికిత్స ద్వారా స్టంట్ వేయడం జరిగింది.దీనితో ఆస్పత్రిలో ప్రాణాలు కాపాడిన డాక్టర్ బృందానికి పేషంట్ సరో జబంధువులు కృతజ్ఞతలు తెలిపారు.డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ. మంచిర్యాల జిల్లా కేంద్రంలో గుండెపోటుకు సంబంధించి అధునాతనమైన వైద్య సేవలు తమ ఆసుపత్రిలో అందిస్తున్నామని పేషెంట్ కు అత్యవసర సమయంలో ఎక్కువ సమయాన్ని వృధా చేయకుండా మా వైద్య సేవలను వినియో గించుకోవాలి తెలిపారు.

## ఉప్పల్ కురుమ భవన్ నిర్మాణ భూమి పూజ

**ఎంపి ఈటల రాజేందర్ ని ఆహ్వానించిన ఉప్పల్ కురుమ సంఘం ప్రతినిధులు**



**ఉప్పల్,మే10( సూర్యరేఖ)** ఉప్పల్ బీరప్పగడ్డలో ఈ నెల 16వ తేదీ శుక్రవారం కురుమ భవన నిర్మాణం భూమి పూజ కార్యక్రమానికి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఉప్పల్ కుర్మ సంఘ ప్రతినిధులు శనివారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.కురుమ భవన్ బీదలందరికి ఉపయోగపడుతుంద ని అన్నారు.భూమి పూజ కార్యక్రమానికి తప్పకుండా వస్తానని కురుమ సంఘం ప్రతినిధులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మునిపల్ వైస్ చైర్మన్ గొరిగే కృష్ణ కురుమ,కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ,జోన్ ఉపాధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ,ఉప్పల్ జోన్ కురుమ సంఘం కార్యదర్శి కోంద్ర హనుమంతు కురుమ,ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ,ఉప్పల్ కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ జనరల్ సెక్రెటరీ ఎర్ర శ్రీనివాస్ కురుమ సలహాదారులు గొరిగే ఐలయ్య కురుమ కోశాధికారి శాగా పెంటయ్య కురుమ,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మోటే నరసింహ కురుమ,సహాయ కార్యదర్శి నర్రి మహేందర్ కురుమ గొరిగే నరసింహ కురుమ యూత్ అధ్యక్షులు ముత్యంగారి రాకేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డినగర్ లో విద్యుత్ లైన్ శాశ్వత పరిష్కారం చేసిన విద్యుత్ శాఖ అధికారులు

**అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ఆకారపు అరుణ్ పటేల్**

**ఉప్పల్,మే10 (సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని రామ్ రెడ్డినగర్ స్ట్రీట్ నెంబర్ 2,3లలో ఎన్నో ఏళ్లుగా విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉండడంతో రామ్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాకేష్ ఇరుపాటి,ఉప్పల్ నియోజకవర్గం యువజన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ దృష్టికి తీసుకువచ్చారు.స్పందించిన అరుణ్ పటేల్ వెంటనే విద్యుత్ శాఖ అధికారులు ఏడిఈ,ఏ ఈలతో మాట్లాడి ప్రమాదాలు జరగక ముందే వెంటనే సమస్యను పరిష్కరించాలని వారి కి విజ్ఞప్తి చేశారు. వెంటనే సిబ్బందిని రంగంలోకి దింపి విద్యుత్ తీగలను కొత్త తీగలను ఎత్తుగా లాగించి ఎటువంటి ప్రమాదానికి లోను కాకుండా చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆకారపు



అరుణ్ పటేల్ మాట్లాడుతూ... రామ్ రెడ్డినగర్ లో విద్యుత్ సమస్య శాశ్వతంగా పరిష్కారం అయిందని ఆయన తెలిపారు. సమస్యను తెలిపిన వెంటనే పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ



కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్,హబ్సిగూడ డివిజన్ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాను,కోదండ రామా లయం డైరెక్టర్ మల్లయ్య,మహేష్,నవీన్, అశోక్ సందీప్, భాస్కర్,నగేష్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో భూమి అభివృద్ధి పనులు..




**నిజాంపేట,మే10(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనులలో భూమి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఏపీవో శ్రీనివాస్ తెలిపారు.శనివారం నగరం,రాంపూర్,నస్కల్, గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేస్తున్న పని ప్రదేశాల్లో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ...ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు ఉదయం పూట పనులు చేసుకుని,ఎండ తీవ్రత కాకముందు పనులు ముగించుకొని వెళ్లాలని, రాష్ట్రంలో అధిక ఎండ ఉష్ణోగ్రతలు తీవ్రతరం కావడంతో ఆరోగ్యాలు కాపాడుకోవాలని తెలిపారు.ఎండలో పనిచేస్తున్న కూలీలకు వసతులు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు గోపి దుర్గారాజ్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూరం విజయవంతం కావాలి..

**శ్రీ కోదండరామ రామలింగేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు..**
**భారత సైన్యానికి మద్దతుగా హనుమాన్ చాలీసా పారాయణం..**
**దేశం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక అభిషేకాలు..**




**ఉప్పల్,మే10 (సూర్యరేఖ)**దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు రామంతపూర్ లోని శ్రీ కోదండ రామ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఆపరేషన్ సింధూరం విజయవంతం కావాలని భారత సైన్యానికి మద్దతుగా,దేశం సుభిక్షంగా ఉండాలని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,హనుమాన్ చాలీసా నిర్వహించారు.ఆలయ చైర్మన్ కంది ఆగిరెడ్డి సూచన మేరకు దేవాలయ పాలక మండల సభ్యులు వేం యాకూబ్ రెడ్డి,కందుకూరి నాగరాజు,చేవెళ్ల మల్లయ్య,నాగారం శ్రీనివాస చారి,తిరుపతి సంపత్, మోలుగురి శ్రీ వాణి,ఆలయ ఈవో కూర అంజయ్య, ఆలయ అర్చకులు,సిబ్బంది,పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

**రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిన వేముల మల్లేష్**



**రాజేంద్రనగర్,మే10(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృ ద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ సూచించారు.ఇటీవల రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా నియామకమైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను శనివారం ఆయన నివాసంలో జిల్లా అధికార ప్రతినిధి వేముల మల్లేష్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభకాంక్షలు తెలియనజేశారు.ఈ సందర్భంగా రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించాలని అన్నారు.ప్రజా సమస్యలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీయాలని వెల్లడించారు.ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.

# కాలం చెల్లిన కూల్ డ్రింక్స్.. ఆస్వస్థతకు గురైన చిన్నారులు





**తనిఖీ కేంద్రం నీ జాడ ఎక్కడ..?**
**ప్రాణాలు పోతే కానీ అధికారులు స్పందించరా.?**

మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండల కేంద్రంలో గోదావరి నదికి వెళ్లే రోడ్డు మార్గంలో చింతల శ్రీనివాస్ కరిమల కిరణషాపులో గురువారం ఇద్దరు చిన్నారులు కూల్ డ్రింక్స్ (మజా) కొనుక్కొని తాగారు.అనంతరం ఆ చిన్నారులు వాంతులు చేసుకొని అస్వస్థతకు గురయ్యారు. కిరాణా షాపులో పిల్లలు కొనుక్కొని తాగిన కూల్ డ్రింక్స్ ను పరిశీలించిన పేరెంట్స్ దానిపై ఎక్స్పైర్ డేట్ అయిపోయినట్టు గుర్తించారు. హుటాహుటిన ఆ పిల్లలను ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.పెద్ద మొత్తంలో ఆ కాలనీ వాసులు, అస్వస్థత గురైన పిల్లల తల్లిదండ్రులు కిరాణం షాప్ నడిపిస్తున్న యజమాని దగ్గరకు వచ్చి నిలదీసి అడగగా దానిని నేను చూసుకోలేదని నిర్లక్ష్యపు సమాధానాలు ఇవ్వడం కోసమెరుపు. కాలనీవాసులు కిరాణా షాపులో ఉన్న కూల్ డ్రింక్స్ కాటన్ డబ్బాను ఓపెన్ చేసి చూడగా అందులో మొత్తం బాటిల్లపై గడువు ముగిసిన కూల్ డ్రింక్స్ ఉన్నట్టుగా వారు గుర్తించారు.అనంతరం లక్షెట్టిపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా అక్కడికి చేరుకున్న లక్షట్ పేట ఎస్ఐ సురేష్ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అతనిపై చట్టరీత్యాచర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది. కిరాణాషాపులో ఇప్పటికే పలు మార్లు ఇలానే జరిగిందని,ఇక్కడ ఉన్నటువంటి బేకరీ,కూల్ డ్రింక్,స్వీట్ హౌజ్ లలో అధికారులు తనిఖీలు లేకపోవడం వల్ల నాసిరకం,గడువు ముగిసిన కూల్ డ్రింక్స్ వాటర్ బాటిల్ లను అమ్ముతూ వారి వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారని నెలలో ఒకసారైనా సంబంధిత అధికారులు హొటల్స్ కిరాణా షాపు బేకరీ,స్వీట్ హౌజ్ లలో తనిఖీలు నిర్వహించి నాసిరకం తినుబండరాలు అమ్ముతున్నటువంటి వ్యక్తులపై చట్టరీత్యాచర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.



# యుద్ధంలో సైన్యం,ప్రజలు క్షేమంగా ఉండాలని పూజలు





**ఆపరేషన్ "సింధూర్"తో పహల్గాం అమరులకు నివాళి..**
**హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు..**
**మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం..**

**బెల్లంపల్లి,మే10(సూర్యరేఖ)** భారత్ - పాకిస్థాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో దేశ సైనికులకు,వీర జవాన్లకు,ప్రజలకు ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకూడదని,యుద్ధంలో భారత్ విజయం సాధించాలని,ఆపరేషన్ సింధూర్ సక్సెస్ కావాలని బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం సుర్జాపూర్ గ్రామంలోనీ ఆంజనేయ స్వామి ఆలయంలో బిజెపి మండల అధ్యక్షులు రామయ్య యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పాకిస్తాన్ కు చెందిన లష్కరే తోయిబా జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థలకు చెందిన తీవ్రవాదులు భారత దేశానికి చెందిన హిందువులను ప్రత్యేక లక్ష్యంగా చేసుకుని అమాయకులను వారి భార్య,కుటుంబ సభ్యుల ముందే విచక్షణ రహితంగా కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండించారు.భర్తల్ని చంపి మహిళల సింధూరాన్ని దూరం చేయడాన్ని ప్రతి భారతీయుడు, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జీర్ణించుకోలేదని అన్నారు.దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని మోడీ హెచ్చరించినట్లుగానే ఆపరేషన్ సింధూర్ పేరుతో పాక్ పై యుద్ధం ప్రకటించారని అన్నారు.ఈ యుద్ధంతో చనిపోయిన కుటుంబాలకు శాంతి కలగాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ యుద్ధంలో భారత్ విజయం సాధించాలని,ఆర్మీ జవాన్లకు,భారత సైన్యానికి,దేశ ప్రజలకు ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగకూడదని దేవున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. పాకిస్తాన్ అమాయక ప్రజలపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు.నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపర్చాలని,ఆయన నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉంటుందని తెలిపారు.పాకిస్తాన్ టెర్రరిస్టులు భారత్ జోలికొస్తే మోదీ మిమ్మల్ని బలి తీసుకున్న ఇస్తారని హెచ్చరించారు.మోడీకి,వీర జవాన్లకు140 కోట్ల మంది ప్రజల మద్దతు ఉందని తెలిపారు. ఆలయంలో పూజ చేసిన తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రామయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి గోవర్ధన్,గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్రంమంత్రి జి.కిషన్‌రెడ్డికి కుమార్తె వివాహ ఆహ్వానం అందజేసిన రాధాకృష్ణ

**మెహిదీపట్నం,మే10 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సబ్యుడు జి.రాధాకృష్ణ తన కూతురు వివాహ వేడుకలకు హాజరై కావలసిందిగా కోరుతూ కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి వివాహ ఆహ్వాన పత్రిక అందజేసారు.కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని లసిన వారిలో సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజక వర్గం గుడిమల్కాపూర్ బాజాపా డివిజన్ అధ్యక్షుడు దేవర వంశీ,సినియర్ నాయకురాలు ఉమారాణి, తదితరులు పాలుగొన్నారు.



## ఘనంగా కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు..



**ఉప్పల్,మే10(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు డివిజన్ వార్డు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిలకనగర్ డివిజన్ నాయకులు మాస శేఖర్,మాజీ డివిజన్ అధ్యక్షులు చేర్యాల శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్,సోషల్ మీడియా ఇన్చార్జ్ బింగి శ్రీనివాస్,ఫోటో బాలు,బంటి గౌడ్,కొండ్ర రాములు,పురుషోత్తం,అవినాష్ యాదవ్, కార్పొరేటర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.


## గుర్తు తెలియని వ్యక్తి మృతి..



**ఉప్పల్,మే10(సూర్యరేఖ)**వడ దెబ్బ తగిలి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 2న నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద అపస్మారక స్థితిలో పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తి (40)ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సంఘటనా స్థలానికి చేరు కున్న పోలీసులు అతడిని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ శుక్రవారం మృతి చెంచాడు. మృతహాన్ని మార్చురీలో భద్రపరిచారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విగ్రహాల ప్రతిష్టాపన మహొత్సవంలో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్,మే10 (సూర్యరేఖ)** ఓల్డ్ మల్లాపూర్ గ్రామంలోని శ్రీ సీతా రామంజనేయ స్వామి వారి దేవస్థానంలో శనివారం జరుగుతున్న దేవీ దేవతల విగ్రహాల ప్రతిష్టాపన మహొత్సవంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటి సభ్యులు,మల్లాపూర్ వాసులు భక్తులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థ,చట్టాలపై అవగాహన అవసరం







**క్రమశిక్షణ ఉంటేనే వృత్తిలో విజయం..**

**శిక్షణ తరగతుల్లో ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకరరావు**

**బెల్లంపల్లి,మే10 (సూర్యరేఖ)** న్యాయ వ్యవస్థ, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకరరావు అన్నారు. న్యాయవాదులకు క్రమ శిక్షణ కూడా చాలా ముఖ్యమని తెలిపారు. శనివారం మంచిర్యాలలోనీ సుచిత్ర ఇన్ హొటల్లో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రెండు రోజులు శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. న్యాయవ్యవస్థపై అవగాహన ఉన్నప్పుడే ప్రజలు సరైన రక్షణ పొందవచ్చనే భావన కలుగుతుందని తెలిపారు. చట్టం ఏవరికీ చుట్టం కాదు అని,చట్టం ముందు అందరూ సమానులేనన్నారు. ప్రతి న్యాయవాదికి క్రమ శిక్షణ ముఖ్యం అన్నారు. చట్టాలపై అవగాహన లేకుండా వృత్తిలో విజయం సాధించలేరని తెలిపారు.బెంచ్ అండ్ బార్ రిలేషన్ నేర్చుకోవాల ని అన్నారు.సామాజిక బాధ్యతతో న్యాయవాదులు కక్షిదారులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించగా ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి,రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల ఏమాజి జాడి తిరుపతి రాష్ట్ర కార్యదర్శి శైలజ వేణుగోపాల్ రావు,రమేష్ మక్కడ్,ఎం. శ్రీనివాస్ మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ కార్యదర్శి మురళి సీనియర్ న్యాయవాదులు రాజన్న చిట్ల రమేష్ రాజేష్ గౌడ్, రవీందర్ రావు రవీందర్ భుజంగరావు,గంగయ్య, వివిధ జిల్లాల నుండి 400 మంది న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు


## పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా కార్పొరేటర్ బన్నాల గీత జన్మదిన వేడుకలు






**ఉప్పల్,మే10(సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ కార్యాలయంలో చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు,వివిధ డివిజన్ల నాయకులు కార్పొరేటర్ గీత ప్రవీణ్ చేత భారీ కేక్ కట్ చేయించి శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. చిల్కానగర్ డివిజన్ ప్రజలకు జీవితం ఉన్నంతవరకు రుణపడి ఉంటానని, కార్పొరేటర్ గా అవకాశం కల్పించిన ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చేంతవరకు అవిశ్రాంతంగా కృషి చేస్తానని, ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటానని వెల్లడించారు.తన జన్మదినాన్ని పురస్కరించుకొని వచ్చి తనను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు కార్వాన్ లోని ఏకశిలా లక్ష్మీనృసింహస్వామి జయంతి ఉత్సవాలు





**మెహిదీపట్నం,మే10 (సూర్యరేఖ)** కార్వాన్ సాహు లోని ఏకశిలా లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో జయంతి వేడుకలను 11వ తేది ఆదివారం భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రతినిధులు పడాల అనంత కృష్ణ,శ్యామ్ లింగం,ఎన్.శ్రీకాంత్, మణికంఠ,వినిత్,పి.గోపీ,పవన్, సురేందర్,లు తేలిపారు.ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ. స్వామి వారి జయంతి ఉత్సవాలకు నగరం నుంచే కాక చుట్టు పక్క ప్రాంతాల నుంచి సైతం ప్రజలు పెద్ద ఎత్తున హాజరవుతారన్నారు. ఆదివారం ఉదయం మూల ఏకశిలా లక్ష్మీనృసింహస్వామికి అభిషేకం అలంకరణ,ప్రత్యేక పూజలు సర్వదర్శనం,గోత్ర నామాలతో అర్చనలు మధ్యాహ్నం 12 గం.లకు అఖండ హారతి,తీర్థ ప్రసాద వితరణ భజనలు పల్లకీ సేవా,రాత్రి 7.30లకు మహా అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు.

**- హైటెన్షన్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వల్ల రంగులు వేయలేక పోతోన్నం...**

ఆలయం గోడకు అనుకొని ఉన్న హైటెన్షన్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వల్ల ఆలయ పరిసరాల్లో రంగులు, సున్నాలు,శుభ్రపరచలేకపోతున్నామన్నారు. పలుమార్లు ట్రాన్స్ ఫార్మరను తరలించాలని విద్యుత్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ను వెంటనే తరలించాలని సంబంధిత అధికారులను కోరారు.

### అంగరంగ వైభావంగా మాజీ ఎంపీటీసీ కుమారుని వివాహం..



**అందోల్,మే10(సూర్యరేఖ)** పాంపాడ్ గ్రామ మాజీ ఎంపీటీసీ వెంకట్ రావ్ పాటిల్ పుత్రుడు అయిన శివాజీ రావ్ పాటిల్ వివాహ మహొత్సవ వేడుకల్లో ఎన్.ఎస్.యు.ఐ రాయికోడ్ మండలం ఉపాధ్యక్షులు అతిక్ శుభ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన నూతన వదు వరులను ఆశీర్వదించారు. మాజీ ఎంపీటీసీ వెంకట్రావు కుటుంబం ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

### గ్రాడ్యుయేషన్,పోస్ట్ గ్రాడ్యుయేషన్ వారికి లోధ్ క్షత్రియ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ ఘన సన్మానం..



**మెహిదీపట్నం,మే10 (సూర్యరేఖ)** అప్పర్ ధూల్‌పేట్,గంగా బౌలి ప్రాంతంలోని జై లోధేశ్వర్ భవన్ లో లోధ్ క్షత్రియ గ్రాడ్యుయేట్ అసోసియేషన్,లోధ్ క్షత్రియ సదర్ పంచాయతీ సబ్యులు పి.లాల్ సింగ్ కౌన్సిలర్ గోషామహల్,జితేందర్ సింగ్ రిలయన్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ అండ్ కాలేజ్,కమలేష్ సింగ్,వినయ్ సింగ్,వినేష్ సింగ్,ల అద్వర్యంలో 2024,25లో ఉత్తీర్ణులైన 10వ తరగతి, ఇంటర్మీడియట్ గ్రాడ్యుయేషన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదలైన వాటిలో ఉత్తీర్ణులైన బాలబాలికలు సన్మానం చేస్తు,ప్రమోషన్ వేడుక ఘనంగా నిర్వహించింది.బాలబాలికలు సన్మానం చేసి జ్ఞాపికలను అందజేసింది.ఈ సందర్భముగా వారు మాట్లాడుతు. సమాజంలోని ప్రజలు తమ అబ్బాయిలను,బాలికలను పాఠశాలలు కళాశాలలు,విశ్వవిద్యాలయాలకు పంపుతున్నారని,ఇది మన లోధ్ క్షత్రియ సమాజం విద్యారంగంలో పురోగమించడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు.2025 సంవత్సరంలో ఉత్తీర్ణులైన అబ్బాయిలు బాలికల తల్లులు,తండ్రులు ఫారమ్‌ను పూరించడంలో సహకరించాలని గౌరవ ప్రోత్సాహక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అభ్యర్థించారు.

### యుద్ధానికి మేము సైతం..!

**అమరుడా నీకు వందనం..**

**వీర జవాన్ కు ఘన నివాళి..**

**హైదర్ గూడలో ప్రతిజ్ఞ**



**రాజేంద్రనగర్,మే10(సూర్యరేఖ)** దేశభద్రత కోసం సామాన్య జనం కూడా మేము సైతం అంటూ వీర సైనికులకు అండగా నిలుస్తున్నారు. అవసరమైతే యుద్ధానికి మేము కూడా సిద్ధం అంటున్నారు.ఉగ్రవాద ఉన్మాదంతో మానవత్వాన్ని మంటగల్పుతూ సామాన్య పౌరులను బలిగొంటున్న పాకిస్థాన్ అరాచక సైనిక ముఠాలను తరిమికొట్టడానికి తాము ముందుంటామని తెలిపారు.ఈ మేరకు అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ (హైందవ నగర్) వాసులు శనివారం ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్మీ ఆగే బడో..హం తుమారా సాత్ హై..కలిసి పోరాడుదాం. భారతమాత జిందాబాద్..వందేమాతరం..అంటూ నినాదాలు చేశారు.శత్రు సేనలతో పోరాటం చేస్తూ వీర మరణం పొందిన ఆంధ్రప్రదేశ్ సత్య సాయి జిల్లాకు చెందిన నాయక్ తో పాటు పలువురికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పౌర సంఘాలు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఏఈతో కలిసి బస్తీలలో పర్యటించిన డివిజన్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్





**ఉప్పల్,మే10 (సూర్యరేఖ)** మల్లాపూర్ 5వ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్, నెహ్రూనగర్ లో శనివారం మున్సిపల్ ఏ.ఈ. వేణుగోపాల్ తో కలిసి మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ బస్తీలో పర్యటించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆయా కాలనీలలో తీవ్రమైన డ్రైనేజ్ సమస్యతో చాలా ఇబ్బంది పడుతున్నామని ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారు.డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని బస్తీ వాసులు ఈరమ్మ,శేఖర్, మహేష్ భాషద్ ప్రకాష్ నాగరాజ్ ప్రదీప్,లు తదితరులు ఏ.ఈ. వేణుగోపాల్,కప్పర సాయికిరణ్ గౌడ్,ల దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జోష్ ఉపేందర్ రెడ్డి,మనోహర్, వినేష్ యాదవ్ గణేష్ దేవేందర్,బస్తీ వాసులు, పాల్గొన్నారు.

# మాతృ దినోత్సవం సందర్భంగా అలరించిన ప్రదర్శనలు







**ఉప్పల్,మే10(సూర్యరేఖ)** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం శ్రీరాగ రమ్య కల్చరల్ సంస్థ వ్యవస్థాపకులు రమ్య ఆధ్వర్యంలో మాతృ దినోత్సవం సందర్భంగా గురువులు వాళ్ళ కూతురు, కుమారుడితో కలిసి ప్రదర్శనలు ఇచ్చారు.మాధురి తన కూతుర్లతో శ్రీవిఘ్న రాజం భజే,స్వప్న ప్రవీణ్ తన కొడుకుతో భావములోన అంశాన్ని విశ్వజ తన కూతురుతో గణేశా పుష్పాంజలి అశ్విని తన కూతురుతో ఇట్టి ముద్దులాడి అంశాన్ని,పద్మజ తన కూతుర్లతో స్వాగతం కృష్ణ అన్నమాచార్య కీర్తన, రాజ్య లక్ష్మి తన కుమారులతో వీణ,కీబోర్డ్ పై పాటలు పాడారు బిందు తన కుమార్తెతో వాసంతి కొడుకుతో భక్తి పాటలను ఆలపించారు. అమ్మలందరికి రమ్య ఘనంగా సత్కరించారు.

# మణికొండ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా





**మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల**

**రాజేంద్రనగర్,మే10(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని ఆ పార్టీ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాల వివరించారు.సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తామని అన్నారు.శనివారం మున్సిపాలిటీ పరిధిలోని నెక్నంపూర్ అల్కాపూర్ రోడ్ నెంబర్ 1,2 పరిసర ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా విద్యుత్ ఫ్లక్చ్యుయేషన్ తీవ్రంగా ఉందని పరిణామంగా పరికరాలన్నీ దెబ్బతింటున్నాయని పేరుకు మాత్రం వీధి దీపాలు ఉన్నా వెలగడం లేదని స్థానికులు తెలిపారు.అసలే ఎండాకాలం అందులో మంచినీటి సరఫరా నామ మాత్రమని,దీంతో వచ్చే బిల్లు మాత్రం తగ్గడం లేదని పరిష్కారంగా కొంతమంది ఉన్న కనెక్షన్ తీయించుకుంటున్నట్లు వివరించారు.కోర్టు మెట్లెక్కి కట్టిన రిజర్వాయర్లను వాడుకోవడం చేతకాని జలమండలి అధికారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వీధికుక్కల బెడద తీవ్రంగా ఎదుర్కుంటున్నామని తెలియపరచారు.వీధులు శుభ్రపరచడం నామ మాత్రంగా కొనసాగిస్తున్నారని పలితంగా చెత్త పోగై దోమల బెడద తీవ్రంగా ఎదుర్కుంటున్నామని వాపోయారు.సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా అధికారులతో మాట్లాడతామని వివరించారు.త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్,బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి,షేక్ ఆరిఫ్ మహమ్మద్ ఏర్పుల శ్రీకాంత్,యాలాల కిరణ్ సుమనళిని బొడ్డు శ్రీధర్,రమణమూర్తిలు పాల్గొన్నారు.

## కులగణనతోనే దేశాభివృద్ధి సాధ్యం

-దేవర శ్రీనివాస్



**మెహిదీపట్నం,మే10(సూర్యరేఖ)** బ్యాక్వర్డ్ క్లాసెస్ సెంటర్ ఫర్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో బీసీసీఈ అధ్యక్షుడు,బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్ అధ్యక్షతన హైదరాబాద్ సోమాజిగూడలో కుల గణన,ఓబీసీల భవిష్యత్ నిర్మాణం,సామాజిక న్యాయం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా రాజ్యసభ సభ్యులు బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్,విశిష్ట అతిథిగా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సహాయ మంత్రి నరేంద్ర కశ్యప్,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య,రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్,వివిధ రంగాలలో బీసీ వర్గానికి చెందిన నిష్ణాతులు,రాజ్యాంగ నిపుణులు,విద్యావేత్తలు,సామాజిక వేత్తలు వివిధ సంఘాల నాయకులతో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహకార దర్శి ప్రభు పూజారిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ..కులగణనతోనే దేశాభివృద్ధి సాధ్యమని,ప్రధాని నరేంద్ర మోదీ ఆ దిశగా అడుగులు వేయడం ఓబీసీలకు మంచి చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

## సజావుగా కొనుగోలు ప్రక్రియ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..



**రామాయంపేట,మే10(సూర్య రేఖ)** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం రామాయణపేట మండలం అక్కన్నపేటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కొనుగోలుకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంకు తేమ శాతం రాగానే కొనుగోలు ప్రక్రియ మొదలవ్వాలని,ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలు,రైతుల ఖాతా వివరాలను ఎలాంటి ఆలస్యం కాకుండా ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.అకాల వర్షాల నేపథ్యంలో ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని,సరిపడా టార్పాలిన్ లను,గన్ని సంచులను అందుబాటులో ఉంచుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.కొనుగోలు చేసిన ధాన్యానికి అనుగుణంగా లారీలను ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు మండల తహశీల్దార్ పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య..



**నిజాంపేట,మే10(సూర్యరేఖ)** అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందిగామకు చెందిన ఆకుల నాగరాజు(37) అప్పుల బాధతో జీవితంపై విరక్తి చెంది.రాత్రి తన సొంత ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని మరణించడం జరిగిందన్నారు. పోలీసులు మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ బలిజ సంఘం అధ్యక్షునికి గురు పీఠ ఆహ్వాన పత్రిక





**శివంపేట,మే10 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలో గురు పీఠం జరిగే విగ్రహ ప్రతిష్టాపనకు తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,జోగిపేట అడ్వకేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్,మాజీ స్కోర్ చైర్మన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోల్ల సంగమేశ్వర్ మా కుటుంబ స్నేహితులు వారి స్వగృహంలో కలిసి శ్రీగురు పీఠం ఆహ్వాన పత్రికను అందజేసి శాలువతో సత్కరించి కుటుంబ సభ్యులందరిని ఆహ్వానించడమైనది. శ్రీ సంగమేశ్వర్ నాలుగు రోజుల క్రితం రవీంద్రభారతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో విడుదల చేసిన రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం తెలంగాణ రాష్ట్రం డైరీ 2025ను నాకు అందజేసి శాలువతో సత్కరించి ఆప్యాయతను పంచుకున్నారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి తప్పకుండా బంధుమిత్రులతో కలిసి వస్తావని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# భారత త్రివిధ దళాలకు పూర్తిగా సంఘీభావం





**ది సిటిజన్ కౌన్సిల్ సంస్థ సంస్థ కార్యదర్శి బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి**

**రాజేంద్రనగర్,మే10(సూర్యరేఖ)** ఉగ్రవాద చర్యలను అరికట్టేందుకు దేశ త్రివిద దళాలు తీసుకునే ఏ చర్యకైనా సిద్ధంగా ఉంటామని ది సిటిజన్ కౌన్సిల్ సంస్థ సంస్థ కార్యదర్శి బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి అన్నారు.జమ్మూ-కాశ్మీర్లోని పహాల్గంలో అమాయకులపై చేసిన దాడికి ప్రతీచర్యగా మాత్రమే ఆపరేషన్ సింధూర్ పేరిట భారతదేశ త్రివిధ దళాలు పాకిస్థాన్ లోని మూడు ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది శిబిరాల్లో దాక్కున్న టెర్రరిస్టులను పెద్ద సంఖ్యలో అంత మొందించిన భారత సైన్యానికి అభినందనలు తెలిపారు.పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు ఆపరేషన్ సింధూర్ ను చేపట్టడం పట్ల భారతదేశ ప్రజలంతా గర్వపడుతున్నారని ప్రపంచ దేశ ప్రజలు సంఘీభావం తెలుపుతూ ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేసేలా తీసుకొన్న సాహసోపేత నిర్ణయం ప్రపంచానికే దిక్సూచిగా నిలిచిందని తెలిపారు.ఆత్మగౌరవ భారత్ ను,దుర్భేధ్య భారత్ కు హాని తలపెట్టాలని చూసే దుష్ట శక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని,భారత జవాన్లు వారి అంతు చూస్తారని అన్నారు.పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు దిగిన భారత సైన్యానికి ఉగ్రవాదాన్ని అంత మొందించేందుకు సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్న భారత జవాన్లను చూసి పాకిస్థాన్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని శాంతియుతంగా ఉండాలని అన్నారు. లేదంటే భారతీయులందరూ కలిసి దాడి చేస్తే పాకిస్తాన్ పూర్తిగా ఒక రోజులోనే నాశనం అవుతుందని తెలిపారు. ఉగ్రవాదుల మద్దతుదారులు కొంతమంది భారతదేశంలో ఉన్నారని,వారు ఉన్నఫలంగా దేశాన్ని వదిలి వెళ్లాలని డిమాండ్ చేశారు.స్థానిక ప్రజల మద్దతుతో ది సిటిజన్స్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో మణికొండ చింతచెట్టు నుండి మొదలుకొని యోగా కూడలి వరకు సంఘీభావ ర్యాలీ చేపట్టారు.

# నేటి నుంచి పెద్దమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభం



**రామాయంపేట,మే10(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గోల్పర్తి గ్రామ శివారులో శ్రీ పెద్దమ్మ జాతర ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం అవుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఉదయం 8 గంటలకు పుణ్యాహవచనము,రక్షాబంధనం,అఖండ దీపారాధన,గణపతి పూజ,నవగ్రహ మండప తీర్థ ప్రసాద కార్యక్రమాలు జరుగుతాయని గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. అదేవిధంగా సాయంత్రం 5 గంటలకు గ్రామ దేవతలకు బోనాల ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.సోమవారం ఉదయం 8 గంటలకు హెూమం,ఉదయం 11 గంటలకు పెద్దమ్మ-పెద్దిరాజుల కళ్యాణం,మధ్యాహ్నం 1 గంటలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సాయంత్రం 5 గంటలకు పెద్దమ్మ బోనాలు ఊరేగింపు,ఒగ్గు కథ ఉంటుందని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 8 గంటలకు ఒగ్గు కథ అమ్మవారికి పంచామృత అభిషేకం,తీర్థ ప్రసాద కార్యక్రమం,సాయంత్రం 6 గంటలకు బండ్ల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని,ఈ జాతర ఉత్సవాలకు శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధీశ్వరులు, పరమహంస పరివ్రాజాకచార్య,శ్రీ మదనానంద సరస్వతి స్వామి హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ జాతరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పెద్దమ్మ జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు.


## కోదండ రామాలయంలో ప్రహరీ గోడ నిర్మాణం





**శివంపేట,మే10(సూర్యరేఖ):** శివంపేట్ మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలోని ప్రహరీ గోడ నిర్మాణానికి శాస్త్రుల శ్రీ వాత్సవ శర్మ ముందుకు వచ్చి తన సొంత నిధులతో నిర్మాణం కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శివ్వంపేట మండల కేంద్రంలో గల కోదండ రామాలయం చాలా పురాతన మైనదని,చరిత్రగలదని రామాలయ అభివృద్ధి పనులకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని,ప్రస్తుత సాంకేతికత పెరుగుతున్న కాలంలో మానవ సంబంధాలను గుర్తుచేస్తూ శ్రీరాముని ఆచరణలో అందరూ నడిచి హిందూ సంప్రదాయాన్ని చాటి ఆలయాల విశిష్టతను గుర్తించాలని,ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు.చాలా సంవత్సరాలుగా కూలిపోయి ఉండి ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న ప్రహరీ గోడ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తున్న శాస్త్రుల శ్రీవత్సవ శర్మను గ్రామ ప్రజల అభినందించారు.

## నేడు గగన్ పహాడ్ లో విద్యుత్తు సరఫరాల అంతరాయం..



**రాజేంద్రనగర్,మే10 (సూర్యరేఖ)** గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం పదిన్నర నుండి 11 గంటల వరకు పహల్ ఫుడ్ కంపెని శివాజీనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు శివాజీనగర్ పారిశ్రామిక వాడ కొంత ప్రాంతం,శివశక్తి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ పరిసరామిక వాడ ప్రాంతం,10:30 నుండి 11 గంటల వరకు డైమండ్ కంట, తమిళనాడు హెూటల్ ప్రాంతంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ -2025 పోస్ట్ ఆవిష్కరణ

**హైదరాబాద్ :** గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ (గ్లోబల్ రీసెర్చ్ అండ్ క్యాన్సర్ ఎడ్యుకేషన్) ఆధ్వర్యంలో క్వాంబియంట్ డెవలపర్స్ గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ -2025 ను ఎవర్నార్త్ పైన అనుబంధం తో నిర్వహించనున్నారు . హోటల్ దస్పల్లా, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమం లో పోస్టర్ ఆవిషకరించారు.ప్రపంచంలోనే అతిపెద్ద క్యాన్సర్ అవగాహన పరుగుగా ఇది పేరుగాంచింది.ఈ ఏడాది యొక్క థీమ్: “రన్ ఫర్ గ్రేస్ అండ్ స్క్రీన్ ఫర్ లైఫ్”ఈ రన్ అక్టోబర్ 12న హైబ్రిడ్ మోడ్ లో నిర్వహించబడుతుంది హైదరాబాద్లో ప్రత్యక్షంగా మరియు ప్రపంచం నలుమూలల నుంచి వర్చువల్గా పాల్గొనవచ్చు.ఈ కార్యక్రమాణికి డా. అలగు వర్షిని, ఎయా, కార్యదర్శి, తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ? ముఖ్య అతిథి శిల్పా రెడ్డి, మిసెస్ ఇండియా, మోడల్, ఫ్యాషన్ డిజైనర్, సామాజిక కార్యకర్త ? గెస్ట్ ఆఫ్ హానర్ డా. చినబాబు సుంకవల్లి, సీనియర్ కన్సల్టెంట్, రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్, ౘ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కార్యక్రమానికి డా. సుజాతారావు, డా. ప్రమీల చినబాబు, విజయ్ గారు, యోగేంద్రనాథ్ గారు, భరణేంద్ర నల్లమొట్టు, అశోక్ వెంకటాచలం తదితరులు హాజరయ్యారు. “జాతీయ క్యాన్సర్ వారం సందర్భంగా 70,000 బాలికలకు అవగాహన కల్పించాం. ఈసారి మా సంస్థ నుండి 10,000 విద్యార్థులను రన్కు పంపిస్తాం. క్యాన్సర్ గురించి ధైర్యంగా మాట్లాడాలి,” అని డా. అలగు వర్షిని అన్నారు.“ఆహారం మనకు ఔషధంగా మారొచ్చు లేదా విషంగా మారొచ్చు. ప్రాసెస్డ్ ఫుడ్ను తప్పించాలి. శరీరాన్ని వినాలి. అవసరమైన వారికి స్క్రీనింగ్ టెస్టులను గిఫ్ట్ చేయొచ్చు,” అన్నారు శిల్పా రెడ్డి.“క్యాన్సర్ తక్షణమయిన మరణదండన కాదు. తొలిదశలో గుర్తిస్తే, చికిత్స సాధ్యమే.

# ఈ నెల 25న వివేకానంద ఆవాస విద్యాలయంలో ప్రవేశ పరీక్ష

**రామాయంపేట,మే10(సూర్యరేఖ)**
రామాయంపేట మండల కేంద్రంలోని మెదక్ రోడ్ లో ఉన్న స్వామి వివేకానంద ఆవాస విద్యాలయంలో 3 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు పూర్తిగా ఉచిత విద్య,ఉచిత హాస్టల్ సౌకర్యం,ప్రైవేట్ పాఠశాలలో,ప్రైవేట్ కళాశాలలో చదివిస్తూ,సేవాభారతి దేశం మొత్తములో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంది.చిన్న వయస్సులోనే విద్యార్థులకు చదువు,సంస్కారం,సత్ప్రవర్తన వారి హృదయాలలో నింపి ఉత్తమపౌరులుగా తయారు చేయాలనే ఉద్దేశ్యంతో స్వామి వివేకానంద అవాస విద్యాలయాన్ని 2006లో ప్రారంభించడం జరిగిందని ఆవాస విద్యాలయ ప్రధాన ఆచార్యులు తెలిపారు.అదేవిధంగా చక్కటి వసతి,భోజనం కల్పిస్తూ ఆటపాటలలో,సాంస్కృతిక కార్యక్రమాల లో శిక్షణ అందిస్తుందని పేర్కొన్నారు. 2025-2026 విద్యా సంవత్సరంగాను ప్రవేశ పరీక్ష మే 25 ఆదివారం ఉదయం 11.30 గంటల నుంచి 2 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ప్రవేశ పరీక్షకు 3,4,5,6,7 తరగతుల విద్యార్థులు తెలుగు/మీడియం ఇంగ్లీష్/ మీడియంలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రవేశపరీక్షకు వచ్చే విద్యార్థులు ప్యాడ్,ఆధార్ కార్డు జిరాక్స్,ఒక పాస్ పోర్టు సైడ్ ఫోటో




తీసుకురావాలన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఉచిత హాస్టల్,ప్రైవేటు పాఠశాలలో చదివిస్తామని పేర్కొన్నారు.ఎంపికైన విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ప్రతి రోజు ఉదయం సాయంత్రం ఆవాసంలో ట్యూషన్ క్లాసులు,స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. దేశ శ్రేయస్సును కోరే ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు లేని పిల్లలను,తల్లి ఉండి తండ్రిలేక ,అలాగే తండ్రి ఉండి తల్లిలేని పిల్లలకు తల్లిదండ్రులు ఇద్దరు ఉండి కూడా బీదరికంలో ఉండే పిల్లలను ఆవాస విద్యాలయములో చేర్పిస్తే వారికి మంచి భవిష్యత్తును అందిస్తుందని తెలిపారు. చదువుకోవాలనే సంకల్పం ఉన్న ఆసక్తిగల విద్యార్థులు మిగతా వివరాల కోసం ఫోన్ 7386660483,9989518920 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

# మే 20న సమ్మెను విజయవంతం చేయండి


## -సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

**రాజేంద్రనగర్,మే10(సూర్యరేఖ)**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని,ఫలితంగా 8 గంటల పని విధానం పోయి 12 గంటలకు పెరిగిందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అన్నారు.కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ జాజాల రుద్రకుమార్ అధ్యక్షతన సీఐటీయూ ముఖ్య నాయకుల వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వలస కార్మికుల శ్రమను కంపెనీ యాజమాన్యాలు దోచుకుంటున్నారని అన్నారు.దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర కార్మిక సంఘాలు బ్యాంకు ఫెడరేషన్లు అందరూ ఏకమై దేశవ్యాప్త సమ్మెను చేస్తున్నారని అన్నారు.ఈ దేశంలో సంపాదన సృష్టించేది కార్మికులే అని,కానీ కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి కార్మికులకు నష్టం చేస్తున్నారని అన్నారు.మే 20 జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్,జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్,జిల్లా సహాయ కార్యదర్శులు అల్లి దేవేందర్,వీరయ్య,సునీత,స్వప్న,జిల్లా కమిటీ సభ్యులు ఎల్లయ్య,ఈ.నరసింహ టి.నరసింహ ఎల్లేశ బుగ్గరాములు ప్రవీణ్ పెంటయ్య ఎల్లయ్య,రాములు,బుట్టి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆపరేషన్ కగార్‌కు తాత్కాలిక బ్రేక్

**హైదరాబాద్ :** తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇండియా- పాకిస్తాన్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా ఈ నిర్ణయం తీసుకుంది. మావోయిస్టుల కంచుకోటగా భావిస్తున్న కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో విస్తృతంగా తనిఖీలు చేస్తున్న అఖీఖఈ బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశించారు. తెలంగాణ సరిహద్దుల్లో వ్యూహాత్మకంగా మోహరించిన అఖీఖఈ కోబ్రా ప్రత్యేక దళాల జవాన్లు వెంటనే తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు అందాయి. దీంతో ములుగు జిల్లాలోని సున్నితమైన ప్రాంతాల నుంచి బలగాలు ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొనడానికి హుటాహుటిన బయలుదేరుతున్నాయి. భారత్-పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న నేపథ్యంలో, దాదాపు 5 వేల మంది అఖీఖఈ జవాన్లను కర్రెగుట్టల నుంచి వెనక్కి రప్పిస్తున్నారు. ఈ బలగాలు రేపటి ఉదయానికల్లా అంతర్జాతీయ సరిహద్దుకు చేరుకోనున్నాయి. దేశ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో మావోయిస్టులపై పోరాటం మాత్రం కొనసాగుతుంది. అక్కడ ఆఖీఉ, ౧ుఈ, బస్తర్ ఫైటర్స్ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ యథావిధిగా కొనసాగనుంది. దాదాపు 20 రోజులుగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు హతమయ్యారు. ఏప్రిల్ 26న 38 మంది, మే



7న 22మందితో పాటు మరికొందరు మరణించారు. ఈ ఆపరేషన్‌లో నలుగురు పోలీసులు సైతం ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉండగా.. తెలంగాణ రాష్ట్ర కమిటీకి చెందిన మావోయిస్టులు ఆరు నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటించారు. పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజల నుండి శాంతి చర్చల కోసం వస్తున్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మావోయిస్ట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రతినిధి జగన్ లేఖ విడుదల చేశారు.శాంతి చర్చలకు అనుకూలమైన వాతావరణం ఏర్పరచడానికి ఈ కాల్పుల విరమణ ప్రకటన ఒక ప్రయత్నంగా చూడాలన్నారు. తాజాగా భారత్, పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తల నేపథ్యంలో ఆపరేషన్ కగార్‌కు కేంద్రం తాత్కాలికంగా బ్రేక్ వేసింది.

## యుద్ధప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు



**హైదరాబాద్:** సీతారామ ఎత్తిపోతల పథకంతో పాటు సీతమ్మ సాగర్ ఆనకట్టను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పనుల పురోగతికి సంబంధించిన అంశాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి హైదరాబాద్ జలసౌధలో ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. ఇల్లందుకు సాగునీరు అందించే విషయమై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యను కూడా సమావేశానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనుమతులు, పనుల పురోగతి, భూసేకరణ, సంబంధిత అంశాలపై ఇంజినీర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. సమస్యలుంటే పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని ఇంజినీర్లను ఆదేశించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపాదించిన తరహాలో ఇల్లందు మీదుగా నీరు ఇస్తే జిల్లా మొత్తానికి ప్రయోజనకరంగా ఉంటుందని గుమ్మడి నర్సయ్య మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డిజైన్ ప్రకారం ముందుకెళ్తూ.. అవసరమైన చోట లింక్ కెనాల్ ద్వారా పనులు చేపట్టవచ్చని ఇంజినీర్లకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో సీతారామ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు జరగలేదన్న మంత్రి ఉత్తమ్ కుమార్.. కాంగ్రెస్ ప్రభుత్వ కృషితో నీటి కేటాయింపులు జరిగాయని మరోసారి తెలిపారు. సీతమ్మ సాగర్ పనులను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలు రూపొందించామని.. పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తామన్నారు.

## భారత సైన్యం పోరాటం అద్భుతం

**సిద్దిపేట :** పాకిస్తాన్‌లో ఉగ్రవాదులను ఏరి వేయడానికి భారత సైన్యం అద్భుతంగా పోరాటం చేస్తోంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశంసించారు. పహల్గాంలో అమాయకులైన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం కలిచివేసిందన్నారు. సిద్దిపేటలో శ్రీశ్రీశ్రీ దుర్గా ప్రసాద్ స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీ సంతోషిమాత దేవాలయంలో 108 హోమ కుండాలతో హనుమాన్ యజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఈ హోమంలో పాల్గొన్న భక్తులందరికీ పేరుపేరునా నమస్కారం. దుర్గాప్రసాద్ స్వామీజీ చేతుల మీదుగా ఈ హోమం సిద్దిపేటలో జరగడం చాలా సంతోషంగా ఉంది. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని, భారతదేశంలో శాంతి నెలకొలపాలని దుర్గాప్రసాద్ స్వామీజీ ఆశీస్సులతో చేసే ఈ హోమం ఫలించాలని కోరుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రం సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను. మన సైనికులకు బలాన్ని అందించి, ఉగ్రవాదులపై విజయం సాధించాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. తెలంగాణలో ఈ భక్తి కార్యక్రమం మొట్టమొదటగా సిద్దిపేటలో ప్రారంభించడం జరిగిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ముఖ్యంగా యువతను భక్తి మార్గంలో నడిపించడానికి, సక్రమంగా క్రమశిక్షణతో నడిచేందుకు ఈ హనుమాన్ దీక్ష ఉపయోగపడుతోంది. కొంతమంది యువత దీక్ష పట్టిన సమయంలో మండుతున్న ఎండలో చెప్పులు లేకుండా తిరుగుతుంటారు.వారు భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు. ప్రజలు చెడు మార్గాన్ని అనుసరించకుండా, మంచి మార్గంలో వెళ్లడానికి ఇలాంటి వారు స్ఫూర్తిగా నిలుస్తారు. భగవంతుని పూజిస్తూ, తల్లిదండ్రులను పూజిస్తూ, కష్టాన్ని నమ్ముకుని జీవితంలో పైకి రావాలి అని హరీశ్‌రావు అన్నారు. ఈ రోజు సాయంత్రం సిద్దిపేట క్యాంప్ ఆఫీస్‌లో దుర్గాప్రసాద్ స్వామీజీ ఆధ్వర్యంలో భిక్ష, భజన కార్యక్రమం ఉంది. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీ అందరినీ కోరుతున్నాను. ప్రతి సంవత్సరం కోమటి చెరువులో తెప్పోత్సవం చేసుకుంటున్నాం. తెప్పోత్సవం అంటే ఎక్కడో విజయవాడలో లేదా ఇంకెక్కడో చూసేవాళ్లం. ఇప్పుడు కాళేశ్వరం నీళ్లతో కోమటి చెరువును నింపి, గోదావరి నీళ్లలో తెప్పోత్సవం చేసుకుంటున్నాం. ఈ సారి కూడా సిద్దిపేట కోమటి చెరువులో అద్భుతంగా తెప్పోత్సవం నిర్వహించుకుందాం అని హరీశ్‌రావు అన్నారు.

## పట్నంలో పుట్టగొడుగుల్లా ప్రైవేటు ఆస్పత్రులు..

-మొదటిపేజీ తరువాయి

వసూళ్లు చేస్తూ అమాయకపు ప్రజలను నిండా ముంచుతున్నారు. దీనిపై స్పందించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తోంది. పట్టణంలో సుమారు 20 వరకు ప్రైవేటు దవాఖాలను నెలకొల్పి వాటిలో స్టాఫ్ నర్సుల ద్వారా చికిత్సలు నిర్వహించి అమాయకులను బలి తీసుకుంటున్నారు. ఇటీవల ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని మంచాల రోడ్డులోగల విజయలక్ష్మి ఆస్పత్రిలో ఓ మహిళకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిర్వహించగా, అది వికటించింది. ఆ సంఘటన మరువకముందే నగరంలో ఉన్న వైద్యురాలు.. స్టాఫ్ నర్సుల చేత వాట్సప్‌కాల్‌లో వైద్య చికిత్సలు చేయించటం ద్వారా ఓ తల్లి కడుపులోనే ఇద్దరు కవలల పిల్లలు మృతిచెందారు.

**ప్రైవేటు దవాఖానల్లో కొనసాగుతున్న భ్రూణహత్యలు**

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గతంలో ఓ ప్రైవేటు దవాఖానలో డెలవరీ కోసం వచ్చిన ఓ గిరిజన మహిళ ఆడ శిశువుకు జన్మనిచ్చింది. అప్పటికే ఆ మహిళకు ఇద్దరు ఆడపిల్లలు ఉండటంతో తనకు మగబిడ్డ కావాలనుకుంటే ఆడబిడ్డ పుట్టిందని, ఈ బిడ్డను నేను సాకలేనని చెప్పటంతో ఆ ఆస్పత్రి యాజమాన్యం ఆడబిడ్డను ఇతరులకు విక్రయించేందుకు సహాయంచేసింది. దీంతో వైద్యారోగ్యశాఖ అధికారులు ఆ దవాఖానను సీజ్ చేశారు. మళ్లీ రెండు నెలల తర్వాత అదే వైద్యులు పేరుమార్చి దవాఖానాను కొనసాగిస్తున్నారు. ఇలాంటి ఘటనలు ఇబ్రహీంపట్నంతోపాటు యాచారం మండలం మాల్‌లోని పలు ప్రైవేటు హాస్పిటళ్లలో కడుపులోనే ఆడబిడ్డలను చిదిమేస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గిరిజన తండాల్లోని ఆర్ఎంపీ డాక్టర్ల ద్వారా ఈ ఆస్పత్రులకు రెఫర్ చేయించుకుని ఆడబిడ్డలు ఉంటే కడుపులోనే చిదిమేస్తున్నారని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవల్సిన వైద్యారోగ్యశాఖ అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవటం లేదని గ్రామీణప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు.

**ప్రైవేటు ఆస్పత్రికి పోతే భయం.. భయం..**

ఓవైపు ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన వైద్య చికిత్సలు నిర్వహించటంలేదు, వైద్యులు కూడా సకాలంలో అందుబాటులోకి రాకపోవటంతో చేసేదేమీలేక ప్రజలు ప్రైవేటు ఆస్పత్రులను సంప్రదిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యులు లక్షల ఫీజులు వసూళ్లు చేస్తూ పేదప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అర్హతలేని వైద్యులతో వైద్య చికిత్సలు నిర్వహిస్తూ%ో% ఆస్పత్రుల్లోనే మెడికల్ షాప్‌లను ఏర్పాటు చేసుకుని, అవసరం లేని మందులు రాసి వేలల్లో డబ్బులు వసూళ్లుచేసి మళ్లీ తిరిగి అవే మందులు మెడికల్‌షాప్‌కి తీసుకెళ్లి విక్రయిస్తున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలొస్తున్నాయి. ఇలాంటి వాటిపై ఓ కన్నేసి చర్యలు తీసుకోవల్సిన ప్రభుత్వ అధికారులు కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోవటంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**అందుబాటులో ఉండని వైద్యులు..**

ప్రైవేటు ఆస్పత్రులను స్థాపించిన వైద్యులు, యాజమాన్యాలు అందుబాటులో ఉండరు. ఇక్కడ ఆస్పత్రిని ఏర్పాటుచేసి వారు నగరంలోని పెద్దపెద్ద దవాఖానాల్లో చికిత్సలు నిర్వహిస్తుంటారు. ఇక్కడ ఎమర్జెన్సీగా ఎవరైనా వైద్యంకోసం వస్తే నగరం నుంచే ఆన్‌లైన్‌లో ఇక్కడ ఉన్న అనుభవం లేని నర్సులతో చికిత్సలు చేయిస్తున్నారు. దీంతో ఎంతోమంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. అలాగే, గంటల తరబడి వైద్యుల కోసం నిరీక్షించి.. నిరీక్షించి ప్రాణాలు పోగొట్టుకోవల్సిన పరిస్థితులు కూడా దాపురిస్తున్నాయి. ఒకరిపేరున ఆస్పత్రి ఏర్పాటుచేస్తారు. ఆయన ఎవరో కూడా ఇక్కడ ఉండరు. అర్హత ఉన్న ఓ వైద్యుని పేరున ఆస్పత్రి ప్రారంభించి ఆయనకు ఎంతో కొంత ముట్టచెప్పి.. ఇక్కడ ఆస్పత్రిని మాత్రం అర్హతలేని నర్సులతో, ఆర్ఎంపీ డాక్టర్లతో నిర్వహిస్తున్నారు. ఇలాంటి వారిపై పూర్తి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, అర్హతలేని ఆస్పత్రులను తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# గుడిలేని దైవం..అమ్మ..



**అమ్మ లేకపోతే సృష్టే లేదు..**
**కడుపున పుట్టిన పిల్లలకు పెద్దదిక్కు అమ్మ..**
**మాతృత్వాన్ని పంచుతున్న కన్నతల్లులు.**
**"నేడు అంతర్జాతీయ మాతృ దినోత్సవం..**

అమ్మ.. పేరులో ప్రేమని..పిలుపులో మాధుర్యాన్ని నింపుకున్న అమృతమూర్తి అమ్మ అమ్మ.ప్రేమ అంత తీయన కనుకనే ఆ భగవంతుడు తనకు కూడా అమ్మ కావాలనుకున్నాడు.ఈ లోకాన్ని సృష్టించిన ఆ దేవాది దేవుడు కూడా అమ్మ కడుపునే పుట్టాడు.అంత గొప్పది అమ్మ.అమ్మ ప్రేమ గురించి ఎంత చెప్పినా తక్కువే. త్యాగం ప్రేమ కలిస్తే అందులో నుంచే అమ్మే పుట్టుకొస్తుంది.అమ్మకు ప్రత్యామ్నాయం లేదు.అమ్మ ఉన్నచోట అదృష్టం పురివిప్పి ఆడుతుంది. ప్రపంచంలో కనిపించే భగవత్ స్వరూపులు తల్లిదండ్రులు..ఇందులో మొదటి స్థానం అమ్మకే. అందుకే మాతృదేవోభవ అంటూ కొనియాడుతుంటారు.కన్నతల్లిని కంటికి రెప్పలా చూసుకోవాలసిన బాధ్యత బిడ్డలందరిపైనే ఉంది.అందుకోసమే ప్రతి ఏటా అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని జరుపుకుంటూ అమ్మను గౌరవించుకుంటున్నాం.ప్రతి సంవత్సరం మే రెండో ఆదివారాన్ని మాతృ దినోత్సవంగా జరుపుకుంటున్నాం.ప్రపంచ మాతృ దినోత్సవం సందర్భంగా జన్మించిన తల్లిని ఆరాధిద్దాం. పూజిద్దాం..

**రామాయంపేట,మే10(సూర్యరేఖ)**

తను పునర్జన్మనేత్తుతూ బిడ్డకు జన్మనిస్తుంది. పొత్తిళ్లలో పసికందును చూసి ప్రసవేదనను మరిచిపోతుంది.ఏడిస్తే తన్యమిచ్చి ఆకలి తీరుస్తుంది.బుజ్జగిస్తూ బువ్వ పెట్టి,జోలపాడి నిద్రపుచ్చుతుంది.అమృతం ఎలా ఉంటుందో తెలియదు గానీ అమ్మ ప్రేమ ముందు అది దిగదుడుపే ఆమె ప్రేమ ఈ జగాన్ని మురిపింప జేస్తుంది.ఆ పదానికి అంతటి మహాత్మ్యం ఉంది.అంతేకాదు దేవుడు అన్ని చోట్ల తాను ఉండలేక అమ్మను సృష్టించాడు అంటారు.మన పెద్దలు ప్రపంచంలో కనిపించే భగవత్ స్వరూపులు తల్లిదండ్రులు..ఇందులో మొదటి స్థానం అమ్మకే..అందుకే మాతృదేవోభవ అంటూ కొనియాడుతుంటారు.తల్లిదండ్రులను గౌరవించని వారు వాడు సమాజాన్ని కూడా గౌరవించడం లేదు..అందుకే కన్నతల్లిని కంటికి రెప్పలా చూసుకోవాలసిన బాధ్యత బిడ్డలందరిపైన ఉంది. ప్రపంచ మాతృ దినోత్సవం సందర్భంగా జన్మనిచ్చిన తల్లిని ఆరాధిద్దాం..పూజిద్దాం..

**పొగబారిన బతుకుతో ప్రేమను పంచుతూ...**
**-బతుకు చక్రం నడుపుతున్న మర్కు సంతోష.**

కడుపున పుట్టిన కన్నవారే ఆనందంగా భావిస్తూ తన మాతృత్వాన్ని పంచుతూ రోజంతా బీడీలు చుడుతూ బతుకు చక్రాన్ని నడుపుతున్న మాతృమూర్తి రామాయంపేటకు చెందిన మర్కు



సంతోష,తాళికట్టిన భర్త మర్కు సత్యనారాయణ మేస్త్రీ పని చేస్తూ కుటుంబాన్ని వెల్లదీస్తుండగా 2017లో రోడు ప్రమాదం రూపంలో భర్త ప్రాణాలు హరించింది.దీంతో ఒక్కసారిగా ఒంటరితనంతో పాటు కండ్ల ముందు చిన్నారులైన ఇద్దరు కుమారులు కండ్లముందు మెదిలారు. ఎలాగైనా వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని భావించి తన ఇద్దరు కన్న వాళ్లకు ఎలాంటి లోటు రాకుండా కాపాడుతుంది.మాతృదినోత్సవం సందర్భంగా చిన్నారులు తన తల్లి పడుతున్న కష్టానికి ఫలితంగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

**బీడీలు చుడుతూ కుటుంబాన్ని కాపాడుతూ**
**కుటుంబాన్ని నెట్టుకొస్తున్న ప్రమీల రామాయంపేట.**

రామాయంపేటకు చెందిన మేస్త్రి దుర్గయ్య కాయకష్టంతో సంపాదించిన దాంట్లో తృప్తిగా జీవితం సాగిస్తున్న సమయంలో అనారోగ్యంతో 2011లో మృతి చెందాడు.దీంతో కుటుంబవారం భార్య ప్రమీల మీద పడింది.తను బీడీలు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తుంది.కొడుకు వెంకటేష్ ను చదివించలేకపోవడంతో ప్రస్తుతం కూలీ పనులకు వెళ్తున్నారు.పెద్ద కూతురు సింధుజ మానసిక దివ్యాంగురాలు నడవలేక కుర్చీకే పరిమితమైంది. చిన్న కూతురు శిరీష ఇంటర్ చదువుతుంది.తన పిల్లలు ఎవరికి భారం కాకుండా తన రెక్కల కష్టంతో వారి కడుపును నింపుతున్న ప్రమీలకు అభినందనలు తెలపాల్సిందే..

**కుటుంబం భారమై అన్ని తానై మాతృత్వానికి**
**నిదర్శనం..మర్కు భాగ్య రామాయంపేట..**

జీవితాంతం తోడుండాల్సిన భర్త గుండెపోటుతో మరణించడంతో అన్ని తానై..తనువు పుండై తన కూతుర్లను ఉన్నత స్థాయిలో ఉంచాలని పరితపిస్తుంది మాతృమూర్తి వరకు భాగ్య.మెదక్ జిల్లా రామాయంపేట పట్టణానికి చెందిన మరుకు భాగ్య భర్త మరుకు శ్యామ్ రాజ్ 2024లో గుండెపోటుతో మృతి చెందాడు.భర్త చనిపోయే సమయంలో ఇద్దరి కూతుర్లు చిన్న వయసు ఉండడంతో తండ్రి లేని లోటు తీర్చుతూ తాను బీడీలు చుడుతూ కూతుర్లను ఉన్నత చదువులు చదివిస్తుంది.చిన్న వయసులో భర్త చనిపోయి కూతుర్ల పోషణ చదువు తన భుజాన వేసుకుని వారిని ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేసేలా భాగ్య పడ్డ శ్రమ అంతా ఇంత కాదు.తన తనువు పుండైన కూతుర్ల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న మాతృమూర్తి మర్కు భాగ్యకి మాతృ దినోత్సవ శుభాకాంక్షలు..

**మ్యాప్ - రామాయంపేట :**

తను పునర్జన్మనెత్తుతూ బిడ్డకు జన్మనిస్తుంది. పొత్తిళ్లలో పసికందును చూసి ప్రసవవేదనను మరిచిపోతుంది.ఏడిస్తే స్తన్యమిచ్చి ఆకలితీరుస్తుంది.బుజ్జగిస్తూ బువ్వపెట్టి, జోలపాడి నిద్రపుచ్చుతుంది.అమృతం ఎలా ఉంటుందో తెలియదు గాని అమ్మ ప్రేమ ముందు అది దిగదుడుపే.ఆమె ప్రేమ ఈ జగాన్ని మరిపింపజేస్తుంది.ఆ పదానికి అంతటి మహత్త్వం ఉంది.అంతేకాదు దేవుడు అన్ని చోట్ల తాను ఉండలేక అమ్మను సృష్టించాడంటారు మన పెద్దలు. ప్రపంచంలో కనిపించే





భగవత్ స్వరూపులు తల్లిదండ్రులు..ఇందులో మొదటిస్థానం అమ్మకే.అందుకే మాతృదేవోభవ అంటూ కొనియాడుతుంటారు. తల్లిదండ్రులను గౌరవించని వాడు సమాజాన్ని కూడా గౌరవించడం లేదు..అందుకే కన్నతల్లిని కంటికిరెప్పలా చూసుకోవాల్సిన బాధ్యత బిడ్డలందరిపైనా ఉంది.ప్రపంచ మాతృ దినోత్సవం సందర్భంగా జన్మనిచ్చిన తల్లిని ఆరాధిద్దాం..పూజిద్దాం.

**కుటుంబం భారమై.. అన్నీ తానై**
**మాతృత్వానికి నిదర్శనం..సజ్జెనరలక్ష్మీ,శివ్వంపేట**
**జీవితాంతం తోడుండాల్సిన భర్త ఆకాల మరణం**
**చెందడంతో అన్నీ తన కొడుకులను తానై..తనువు**
**పుండై**

ఉన్నత స్థాయిలో ఉంచాలని పరితపిస్తుంది. మాతృమూర్తి వజ్జెవరలక్ష్మి,నర్సాపూర్ నియోజకవర్గం శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన వజ్జె వరలక్ష్మి భర్త వెంకటేశం డిసెంబర్ 2004లో చనిపోయాడు.భర్త చనిపోయే సమయంలో పెద్ద కొడుకు హనుమంతు వయస్సు 8 సంవత్సరాలు చిన్న కొడుకు సాయికిరణ్ నాలుగేళ్ళ వయస్సు, అప్పటి నుండి తండ్రిలేని లోటు తీర్చుతూ తాను వ్యవసాయం చేస్తూ కొడుకులను ఉన్నత చదువులు చదివించింది. ప్రస్తుతం పెద్ద కుమారుడు హనుమంతు డిగ్రీ పూర్తి చేసి ఎల్ఎల్బి ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు.అలాగే గచ్చిబౌలిలో ఫైనాన్స్ కన్సల్టెంట్ గా పనిచేసుకుంటున్నాడు.చిన్న కొడుకు సాయికిరణ్ డిగ్రీ చదువుతున్నాడు.చిన్న వయస్సులో భర్త చనిపోయి కొడుకుల పోషణ చదువు కన్నవాళ్ళకు ఎలాంటి లోటురాకుండా కాపాడుతుంది.మాతృ దినోత్సవం సందర్భంగా చిన్నారులు తన తల్లి పడుతున్న కష్టానికి ఫలితంగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

**బీడీలు చుగుతూ..కుటుంబాన్ని కాపాడుతూ..**
**-కుటుంబాన్ని నెట్టుకొస్తున్న ప్రమీల, రామాయంపేట**
**రామాయంపేటకు చెందిన మేస్త్రీ దుర్గయ్య**

కాయకష్టంతో సంపాదించిన దాంటో తృప్తిగా జీవితం సాగిస్తున్న సమయంలో అనారోగ్యంతో 2011లో మృతి చెందాడు.దీంతో కుటుంబ భారం భార్య ప్రమీల మీద పడింది.తాను బీడీలు చేస్తూ కుటుంబాన్ని నెటుకొస్తుంది.కొడుకు వెంకటేశు చదివించలేకపోవడంతో ప్రస్తుతం అతను కూలీ పనులకు వెళ్తున్నాడు.పెద్ద కూతురు సింధూజ మానసిక దివ్యాంగురాలు.నడవలేక కుర్చీకే పరిమితమైంది.చిన్నకూతురు శిరీష ఇంటర్ చదువుతుంది.తన పిల్లలు ఎవరికి భారం కాకుండా తన రెక్కల కష్టంలో వారి కడుపులు నింపుతున్న ప్రమీలకు అభినందనలు తెలపాల్సిందే.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరసన ర్యాలీ

**నల్గొండ :** చండూరు పట్టణ కేంద్రంలో చేపడుతున్న డబ్బులు రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత లేదని, నిధులు దుర్వియోగం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పనితీరుపై చండూర్ పట్టణ కేంద్రం లో ర్యాలీ నిర్వహించారు. చౌరస్థలో నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి పై ఉన్న సోయి,ఈ ప్రాంత అభివృద్ధి పై లేదు. అబద్దాలు మాటలతో అధికారం లోకి వచ్చిండు. చండూరు పట్టణ అభివృద్ధికి గత టిఆర్ఎస్ ప్రభుత్వం 570 కోట్ల నిధులు మంజూరు చేసింది. మున్సిపాలిటీలో నిధుల దుర్వినియోగం చేస్తున్నారు. చండూర్ పట్టణంలో నాణ్యత లేకుండా డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. పనులు నత్తనడకన సాగుతున్నవి.నిధులు దోచుకోవడం,దాచుకోవడం కోసమే అధికారం లోకి వచ్చారు. నియోజవర్గం అభివృద్ధి వెనకపడింది. అధికారం వచ్చి 16 నెలలు అవుతున్న నియోజకవర్గం అభివృద్ధి శూన్యం. ఎంపీ,ఎమ్మెల్యే గా ఈ ప్రాతం లో అధికారంలో ఉంది ఎం అవృద్ధి చేసారో చూపెట్టాలని ప్రశ్నిస్తున్నాం. మీరు చేసిన అభివృద్ధి మేము చేసిన అభివృద్ధి ఏంటో చూపిస్తాం చర్చకు సిద్ధమా అని అన్నారు..

## మిర్యాలగూడ పట్టణ సమస్యల పరిష్కారానికి కృషి

**మిర్యాలగూడ :** మిర్యాలగూడ కళాభారతిలో పట్టణ అభివృద్ధిపై రెవిన్యూ,మున్సిపల్ అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. వీడియో ప్రజెంటేషన్ ద్వారా పట్టణ సమస్యలను కలెక్టర్ కు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వివరించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. .

## గచ్చిబౌలి స్టేడియం వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్ :** గచ్చిబౌలి స్టేడియం వద్ద ఉద్రిక్తత నెలకొంది. శనివారం సాయంత్రం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అక్కడ ప్రగతిశీల మహిళా సంఘం,ఇతర మహిళా సంఘాలు నిరసనకు దిగాయి. మిస్ వరల్డ్ పోటీలను నిలిపివేయాలని డిమాండ్ చేసారు. స్టేడియం లోపలకు దూసుకెళ్ళే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు,మహిళా కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. సీఎం రేవంత్ కు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. పోలీసులు నిరసనకారులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## లంచం తీసుకుంటూ దొరికిన ఎఈ

**కరీంనగర్ :** ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం లేకుండా పనులు జరగడం లేదనే భావన చాలా మందిలో ఉంది. నిజాయితీగా పనిచేసే ఉద్యోగులు ఉన్నప్పటికీ.. కొందరు అవినీతికి పాల్పడటం వల్ల వ్యవస్థకు చెడ్డపేరు వస్తోంది.తాజాగా... రాజన్న సిరిసిల్ల నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లంచం తీసుకొని అతి తెలివి ప్రదర్శించాడు. లంచం తీసుకొని తప్పించుకునే ప్రయత్నం చేసినా అది బెడిసికొట్టింది. వివరాల్లోకి వెళితే హనుమకొండకు చెందిన ఒక కాంట్రాక్టర్ సిరిసిల్ల జిల్లాలో రూ.8 కోట్ల చెక్‌డ్యామ్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేశాడు. అయితే పెండింగ్‌లో ఉన్న బిల్లుల కోసం అమరేందర్‌రెడ్డి లంచం అడిగాడు. గతంలోనే రూ.4 లక్షలు లంచం తీసుకున్న ఈఈ.. మిగిలిన రూ.50 లక్షల బిల్లు కోసం మరో రూ.75 వేలు డిమాండ్ చేశాడు.అయితే, కథ ఇక్కడే ఊహించని మలుపు తిరిగింది. లంచం విషయం తెలుసుకున్న ఏసీబీ అధికారులు అతడ్నిపట్టుకునేందుకు ఇంటికి వెళ్లారు. ఏసీబీ అధికారులు తన ఇంటికి వస్తున్నారని ముందే పసిగట్టిన అమరేందర్‌రెడ్డి లంచం డబ్బును దాచే ప్రయత్నం చేశాడు. అతి తెలివి ఆలోచనతో ఆ డబ్బును తన చిన్న కుమారుడి టీషర్ట్‌లో చుట్టి ఎవరికీ కనిపించకుండా ఇంటి వెనుక వైపు విసిరివేశాడు. ఆ తర్వాత అమాయకంగా ఏమీ ఎరగనట్టు నటించాడు. కానీ ఆ విషయాన్ని పసిగట్టిన ఏసీబీ అధికారులు లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాల్లో లంచం తీసుకున్న దృశ్యాలు రికార్డయ్యాయి. అమరేందర్‌రెడ్డిని అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు కరీంనగర్ అనిశా కోర్టులో హాజరుపరచారు. కోర్టు అతడికి రిమాండ్ విధించింది. ఈ ఘటన అవినీతిపరులు ఎంత తెలివిగా తప్పించుకోవాలని ప్రయత్నించినా.. చట్టం తన పని తాను చేస్తుందని మరోసారి నిరూపించింది.ఇటీవల ఓ పోలీస్ అధికారి కూడా అతి తెలివిగా లంచం డబ్బులు తీసుకునే ప్రయత్నం చేశాడు. శామీర్‌పేట ఎస్సై ఎం.పరశురాం రూ.2.22 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. ఓ వ్యాపారిని తప్పుడు కేసుతో బెదిరించి డబ్బు డిమాండ్ చేశాడు. టేబుల్ పక్కనున్న చెత్త డబ్బాలో డబ్బు వేయమని చెప్పగా.. బాధితుడు వెళ్లగానే లెక్కిస్తుండగా పట్టుబడ్డాడు. లంచం సొత్తు స్వాధీనం చేసుకుని ఎస్సైని రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన పోలీసు శాఖలోని కొందరి అవినీతిని మరోసారి బయటపెట్టింది.

## డ్రగ్స్ కేసులో ఒమేగా సీఈవో చిగురుపాటి నమ్రత అరెస్ట్

**హైదరాబాద్ :** హైదరాబాద్ పోలీసులు శుక్రవారం ఓ డ్రగ్స్ రాకెట్ లో కీలక వ్యక్తుల్ని అరెస్టు చేశారు. ఒకరు ఓ యువతి..మరొకరు డ్రగ్స్ కొరియర్. పక్కా సమాచారంతో డ్రగ్స్ డెలివరీ తీసుకుంటున్నప్పుడు అరెస్టు చేశారు. ఆమె ఎవరో తెలుసుకుని పోలీసులు కూడా ఆశ్చర్యపోయారు. హైదరాబాద్ లో ఉన్న ఓ ప్రముఖ కార్పొరేట్ ఆస్పత్రి ఓమెగా హాస్పిటల్ యజమాని అయిన వైద్యుడి కుమార్తె నమ్రత చిగురుపాటి. ఆమె కూడా స్వయంగా డాక్టర్.ఓమెగా ఆస్పత్రి సీఈవోగా కూడా వ్యవహరిస్తున్నారు. పోలీసులు ఆమెను పట్టుకున్నప్పుడు ఐదు లక్షల రూపాయల విలువైన సరుకును డెలివరీ తీసుకుంటోంది. ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. రిమాండ్ కు తరలించారు. కానీ ఆమె పరిస్థితి చూసి.. రిహాబిలిటేషన్ సెంటర్ కు తరలించాల్సి వచ్చింది. ముంబైలోని ఓ పబ్ లో ఆమెకు డ్రగ్స్ అలవాటు అయ్యాయి. డాక్టర్ నమ్రత ముంబై నుండి వాట్సాప్ ద్వారా వంశ్ ధక్కర్‌ను సంప్రదించి రూ.5 లక్షల విలువైన కొకైన్ ఆర్డర్ చేశారు. ఈ మొత్తాన్ని ఆన్‌లైన్‌లో బదిలీ చేసి, వంశ్ కింద పనిచేస్తున్న డెలివరీ ఏజెంట్ బాలకృష్ణ అలియాస్ రాంప్యార్ రామ్ ద్వారా హైదరాబాద్‌కు డ్రగ్స్‌ను డెలివరీ చేశారు. సమాచారం అందడంతో రాయదుర్గం పోలీసులు 5:20 గంటల ప్రాంతంలో మాదకద్రవ్యాలను అందజేసేటప్పుడు నమ్రత ,బాలకృష్ణ ఇద్దరినీ అరెస్టు చేశారు, వారు 53 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనుమానితుల నుండి 53 గ్రాముల కొకైన్, రూ.10,000 నగదు మరియు రెండు మొబైల్ ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో, డాక్టర్ నమ్రత ఏడాదిలో దాదాపు రూ.70 లక్షలు డ్రగ్స్ కోసం ఖర్చు చేసినట్లు అంగీకరించారు. ధనవంతుల కుటుంబం కావడంతో చేతిలో కావాల్సినంత డబ్బు ఉండటంతో దాన్ని దురలవాట్ల కోసం మహిళా వైద్యురాలు ఉపయోగించడం ప్రారంభించారు. ముంబైలోని ఓ పబ్ లో పరిచయం అయిన వ్యక్తితో డ్రగ్స్ అలవాటు చేసుకుని దాన్ని వ్యసనంగా మార్చుకున్నారు.

## మామిడి గోదాంలపై టాస్క్ ఫోర్సు దాడులు

**హైదరాబాద్ :** ప్రజల ఆరోగ్యానికి హానికరమైన కాల్షియం కార్బైడ్ను వినియోగిస్తూ.. కృత్రిమ పద్ధతిలో మామిడి పండ్లను మగ్గ పెడుతున్న గోదాంలపై సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు,జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.. మలక్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సలీమ్ నగర్, శాలి వాహన నగర్ లలో గోదాములపై దాడి చేశారు . సలీమ్ నగర్ గోదాంలో సుమారు రూ.60 వేలు. శాలివాహన నగర్ లో రూ.3.50 లక్షల విలువ గల పండ్లను స్వాధీనం చేసుకున్నారు. ఇళ్లను గోదాంలుగా ఉపయోగిస్తూ నిబంధనలకు విరుద్ధంగా పండ్లను మాగ పెట్టేందుకు ఎథిలైన్, కాల్షియం కార్బైడ్, కాల్షియం ఎసిటిలైడ్ వంటి కెమికల్స్ను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు . నిబంధనలకు విరుద్ధంగా కెమికల్స్ వాడటం వల్ల ప్రజలకు చర్మ, ఊపిరితిత్తులు.. తదితర ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. కాల్షియం కార్బైడ్ ఇది నిషేధిత పదార్థం. కానీ పండ్ల వ్యాపారులు మాత్రం 15 కిలోల మామిడికాయలు పండ్లుగా మారేందుకు కాల్షియం కార్బైడ్ను సంబంధించి చిన్న సాషెట్ను సబ్బు పెట్టెల్లో పెట్టి మగ్గిస్తున్నారు. దీంతో 3 .4 రోజుల్లో జరిగే మగ్గింపు ప్రక్రియ కేవలం 1 రోజులోనే పూర్తవుతుంది. ఇదే వ్యాపారులకు దురాశను కలిగించింది.

# పిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు

**హైదరాబాద్ :** భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు భారత్ దీటుగా స్పందిస్తోంది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులు, యుద్ధ విమానాలతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. అయితే, భారత సైన్యం ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోంది. ప్రతీకారంగా భారత దళాలు పాకిస్తాన్‌లోని సైనిక స్థావరంతో పాటు ఉగ్రవాదుల లాంచ్ ప్యాడ్‌ను ధ్వంసం చేశాయి. పాక్ దాడులపై సైన్యం ఇవాళ ఉదయం మీడియా సమావేశం నిర్వహించింది.కల్నల్ సోఫియా ఖురేషీ మాట్లాడుతూ.. పాక్ సరిహద్దు ప్రాంతాలతో పాటు భారత వైమానిక, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని పాక్ దాడికి ప్రయత్నించిందని తెలిపారు. శ్రీనగర్, అవంతిపొర, పఠాన్‌కోట్ వైమానిక స్థావరాలపై జరిగిన దాడులను తిప్పికొట్టామని ఆమె స్పష్టం చేశారు. పాక్ యుద్ధ విమానాలు అనేకసార్లు భారత భూభాగంలోకి చొచ్చుకువచ్చా యని.. 24 చోట్ల ఫైటర్ జెట్‌లతో దాడికి ప్రయత్నించాయని ఆమె వెల్లడించారు. అంతేకాకుండా.. పాక్‌పై బాలిస్టిక్ క్షిపణు లు కూడా ఉపయోగించినట్లు తెలిపారు.ఇలా పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వేళ.. రాజకీయాలకు అతీతంగా కేంద్రం, సైన్యం చర్యలకు పార్టీలు మద్దతు ప్రకటిస్తున్నాయి. నేషన్ ఫస్ట్ నినాదంతో సైన్యానికి అండగా నిలుస్తున్నాయి. తాజాగా.. ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ కీలక కామెంట్స్ చేశారు. పాకిస్తాన్ తీరుపై తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. పాక్ మాటిమాటికి మజాక్ చేస్తుందని.. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదన్నారు. ఈ భూమ్మీదకు వచ్చాక.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలన్నారు.'అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదు. జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలి. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తుంది.. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదు. అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి.' అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యనించారు. యుద్ధం జరిగితే.. భారతదేశంలోని ముస్లింలు దేశం కోసం పోరాడటానికి సిద్ధంగా ఉంటారని ఇటీవల ఓవైసీ కామెంట్స్ చేశారు.మా దేశాన్ని రక్షించడానికి ఏదైనా చేస్తామన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానుకోవాలని.. ఉగ్రవాదం ఏ దేశానికి మంచిది కాదని హితవు పలికారు.



# తెరపైకి వెంకటేశ్, త్రివిక్రమ్ కాంబో!

ఇటీవల 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్నాడు నటుడు విక్టరీ వెంకటేశ్. ఈ చిత్రం దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి వెంకీ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా అనంతరం తన తదుపరి సినిమా విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు వెంకీ. ఇప్పటికే పలు కథలు విన్న ఆయన, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో కలిసి పనిచేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. చాలా కాలంగా ఈ ప్రాజెక్ట్ గురించి చర్చలు జరుగుతుండగా, తాజాగా ఇది ఖరారైనట్లు సమాచారం. ప్రస్తుతం దర్శకుడు త్రివిక్రమ్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారు. ఇటీవలే వెంకటేశ్‌తో కలిసి కథా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అన్నీ అనుకున్న ప్రకారం జరిగితే, ఈ ప్రాజెక్ట్ ఈ ఏడాది చివరిలో సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ప్రముఖ నిర్మాత ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించనున్నట్లు సమాచారం. అయితే, ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వెంకటేశ్ మరియు త్రివిక్రమ్ కలయికలో వస్తున్న తొలి సినిమా కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వెంకటేశ్ నటించిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి సూపర్ హిట్ చిత్రాలకు త్రివిక్రమ్ రచయితగా పనిచేశారు. ఈ చిత్రాలకు ప్రేక్షకుల నుండి విశేషమైన ఆదరణ లభించింది. దీంతో, వీరిద్దరి కాంబోలో రాబోయే సినిమా కూడా అదే తరహాలో ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. వింటేజ్ వెంకటేశ్‌ను మళ్లీ చూడబోతున్నామంటూ వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# 'బద్మాషులు' వచ్చేస్తున్నారు

మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'బద్మాషులు'. శంకర్ చేగూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని తార స్టోరీ టెల్లర్స్ బ్యానర్‌పై బి. బాలకృష్ణ, సి. రామ శంకర్ నిర్మించారు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న బద్మాషులు చిత్రం జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది. దీపా ఆర్ట్స్ ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ మరియు టీజర్‌కు ప్రేక్షకుల నుండి సానుకూల స్పందన లభించింది. గ్రామీణ నేపథ్యంలో సహజమైన హాస్యంతో, ఆకట్టుకునే కథనంతో రూపొందిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించనుంది. దర్శకుడు శంకర్ చేగూరి రిఫ్రెషింగ్ టేకింగ్‌తో, రెండు గంటల పాటు నవ్వులు పూయించేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. పాత్రలు సహజంగా, స్థానికతను ప్రతిబింబిస్తూ ప్రేక్షకులకు 'మన ఊరి కథ' అనే భావనను కలిగించనున్నాయి.



# భారత్-పాక్ సరిహద్దు ఉద్రిక్తతపై జాన్వీ కపూర్ ఆందోళన..


భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆమె స్పందిస్తూ.. వార్తా ఛానెళ్లు, సామాజిక మాధ్యమాల్లో చోటు చేసుకున్న సరిహద్దు ఘటనల దృశ్యాలు సినిమా సన్నివేశాలను తలపించాయని, ఇటువంటి పరిస్థితులను తాను జీవితంలో చూస్తానని ఊహించలేదని జాన్వీ తెలిపారు. సరిహద్దుల్లో నెలకొన్న గందరగోళం తనను తీవ్ర కలవరానికి గురిచేసిందని ఆమె పేర్కొన్నారు. "ఇన్నాళ్లూ విదేశాల్లో ఇలాంటి దాడులు జరిగినప్పుడు శాంతి కోసం కోరుకున్నాం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మన తలుపు వద్దకు చేరింది," అని జాన్వీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘర్షణకు దారితీసిన ఆగ్రహం, నొప్పి తనకు అర్థమవుతున్నాయని, అయితే ఇరువైపులా అమాయక ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లడం తనను భయానికి గురిచేస్తోందని ఆమె అన్నారు. ఏ కారణంతోనైనా అమాయకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దారుణమని జాన్వీ అభిప్రాయపడ్డారు. "ఇది భారతీయ స్వభావానికి విరుద్ధం. మనం ఎప్పుడూ దురాక్రమణదారులం కాదు. ఇతరుల భూభాగంలోకి చొరబడటం, మనల్ని ఆహ్వానించని వారిపై మన అభిప్రాయాలను రుద్దటం మన సంప్రదాయం కాదు," అని ఆమె స్పష్టం చేశారు. దశాబ్దాలుగా పిరికి దాడులను ఎదుర్కొన్న భారత్, ఇప్పుడు గట్టిగా తిరిగి కొట్టిందని, ఇకపై సహనం చూపేది లేదని స్పష్టమైన సందేశం ఇచ్చిందని జాన్వీ అన్నారు.



# శ్రీవిష్ణు 'సింగిల్'కి రికార్డు ఓపెనింగ్స్

## తొలి రోజు కలెక్షన్స్ ఎంతంటే?

శ్రీవిష్ణు ఖాతాలో మరో హిట్ పడింది. ఆయన నటించిన తాజా చిత్రం 'చసింగిల్' ఈ శుక్రవారం(మే 9) ప్రేక్షకుల ముందుకు వచ్చి.. హిట్ టాక్‌ని సంపాదించుకుంది. శ్రీవిష్ణు వన్‌లైన్ పంచ్‌లు, వెన్నెల కిశోర్ కామెడీ టైమింగ్ అదిరిపోయిందంటూ సినిమా చూసిన ప్రేక్షకులు చెబుతున్నారు. ఫస్ట్ షో నుంచే హిట్ టాక్ రావడంతో తొలిరోజు భారీ కలెక్షన్లనే రాబట్టింది. మొదటి రోజు ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా రూ.4.15 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా వెల్లడించింది. బుక్‌మై షోలో 24 గంటల్లోనే 50.71 వేల టికెట్లు బుక్ అయ్యాయి. హిట్ టాక్ రావడంతో రెండో రోజు కూడా భారీగానే బుకింగ్స్ జరిగాయి. సినిమాకు వచ్చిన టాక్‌ని బట్టి చూస్తే..వీకెండ్‌లో కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని సినీ పండితులు అంచనా వేస్తున్నారు. కాగా, ఈ సినిమాకు వచ్చిన లాభాల్లో కొంతభాగం భారత సైనికులకు విరాళంగా ఇస్తామని నిర్మాత అల్లు అరవింద్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇక సినిమా విషయానికొస్తే.. ఈ ట్రయాంగిల్ లవ్‌స్టోరీలో శ్రీవిష్ణుకి జోడీగా కేతికా శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించగా, వెన్నెల కిశోర్ కీలక పాత్ర పోషించారు. అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించిన ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు.




# ఆపరేషన్ సిందూర్ సినిమా టైటిల్.. క్షమాపణలు కోరిన దర్శకుడు

పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు చనిపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో దాదాపు వంద మంది ఉగ్రవాదులని మట్టుబెట్టారు. అయితే ఎంతో పవిత్రమైన సిందూరం దూరం చూసిన వారిని వేటాడే మిషన్‌కి "ఆపరేషన్ సిందూర్" అని పెట్టడమే సరైందని ప్రధాని నరేంద్ర మోదీనే సూచించినట్లు తెలుస్తోంది. మన అక్కాచెల్లెమ్మల నుదుటిన సిందూరం తుడిచేసిన ఉగ్రవాదుల గడ్డపై రక్త సిందూరం పారించేందుకే ఈ పేరు పెట్టారు. అయితే దీనికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ పేరుతో సినిమాలు చేసేందుకు బాలీవుడ్ నిర్మాతలు పోటీ పడ్డారు. ఆ టైటిల్ కోసం ఏకంగా 15 స్టూడియోల మధ్య యుద్ధం జరుగున్నట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆపరేషన్ సిందూర్ పేరు దేశవ్యాప్తంగా భావోద్వేగాన్ని రేకెత్తించగా, సినిమా నిర్మాతలు దీనిని వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. టైటిల్ కోసం పలు నిర్మాణసంస్థలు పోటీ పడుతున్న సమయంలో ఆపరేషన్ సిందూర్ టైటిల్ తో మూవీ అనౌన్స్మెంట్ వచ్చేసింది. అందుకు సంబంధించిన పవర్ ఫుల్ పోస్టర్ నెట్టింట వైరల్‌గా మారింది. ఉత్తమ్ నితిన్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను నిక్కీ విక్కీ భగ్నానీ ఫిల్మ్స్ బ్యానర్ నిర్మిస్తోంది. పోస్టర్ లో ఓ మహిళను చూపించారు. సైనిక యూనిఫామ్ వేసుకుని.. రైఫిల్ పట్టుకుని.. నుదుటున సింధూరం పెట్టుకుని ఆమె కనిపించారు. బ్యాక్ గ్రౌండ్ లో ఫైటర్ జెట్స్ తో పాటు యుద్ధభూమిని కళ్లకు కట్టినట్లు చూపించారు. అయితే యుద్ధ వాతావరణం సమయంలో టైటిల్, పోస్టర్ రివీల్ చేయడంతో కొందరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో చిత్ర దర్శకుడు ఉత్తమ్ మహేశ్వరి క్షమాపణలు తెలియజేశాడు.




Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,